జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 2 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 276 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

- పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్
- రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం
- తెలంగాణసహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా

12

### తెలంగాణపై బీజేపీ వివక్ష చూపిస్తోంది

- రాజకీయంగా రాష్ట్రాన్ని దెబ్బతీయాలని చూస్తోంది
- తెలంగాణకు ఇచ్చింది గుండుసున్నా అని విమర్శ
- మహేశ్ కుమార్ గౌడ్

12



# అభివృద్ధిపైనే దృష్టి

## పేదలు, యువత, అన్నదాతలే టార్గెట్


## రూ. 50,65,345 కోట్లలో కేంద్ర బడ్జెట్

*పేదలు, యువత, రైతులు, మహిళల పురోభివద్ధే లక్ష్యంగా కేంద్రం 2025-26 బడ్జెట్‌ను పార్లమెంటు ముందు ఉంచింది. వికసిత్ భారత్ దిశగా సంస్కరణలు కొనసాగిస్తామని చెబుతూనే సంక్షేమానికి పెద్దపీట వేసింది. ఎవరూ ఊహించని విధంగా చరిత్రలో తొలిసారి వేతన జీవులకు 12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపులు కల్పించింది. మొత్తం రూ.50,65,345 కోట్లతో నూతన బడ్జెట్‌ను ప్రతిపాదించింది.*

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

- ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్
- కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా
- వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట
- 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు
- బీమా రంగంలో ఎఫ్‌డీఐ 100 శాతానికి పెంపు
- వచ్చే వారం ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు... గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు

12



### "మధ్యతరగతి వర్గానికి భారీ ఊరటనిస్తుంది

కేంద్ర బడ్జెట్‌లో 12 లక్షల రూపాయల్లోపు వార్షిక ఆదాయస్తులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం మధ్యతరగతి వర్గానికి భారీ ఊరటనిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2025-26ఆర్థిక సంవత్సరం కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, ప్రజల బడ్జెట్, సంస్కరణల బడ్జెట్ అని మోదీ వ్యాఖ్యానించారు. ప్రతీ భారతీయుడి కలలను నెరవేర్చే ఈ పద్దు.. 140 కోట్లమంది ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందన్నారు. ప్రతీసారి బడ్జెట్ ప్రభుత్వ కోషాగారాన్ని నింపడంపై దృష్టిసారిస్తే.. ఈసారి పద్దు మాత్రం ప్రజల జేబులను నింపడానికి, తద్వారా వారి పొదుపును పెంచడానికి ఉద్దేశించిందని మోదీ వివరించారు.

### బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది




12

### అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్



## దేశమంటే కొన్ని రాష్ట్రాలేనా..

- కేంద్ర బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మాజీమంత్రి హరీష్ రావు
- 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప
- దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు
- కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నా



ప్రజా జ్యోతి వికారాబాద్

కేంద్ర బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నామని అన్నారు. - మిగతా2లో



### ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

- 8 మంది మావోయిస్టులు హతం
- అటవీప్రాంతంలో భద్రతా దళాలు, నక్సల్స్ మధ్య జరిగిన ఎదురుకాల్పులు
- మావోయిస్టు చలపతి, ఆయన టీమ్ ఏరివేత కోసం దాదాపు వెయ్యి మంది జవాన్లు ఈ నెల 19న కూంబింగ్

12

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- కమాండ్ కంట్రోల్ రూంలో రేవంత్ రెడ్డి కీలక భేటీ
- భేటీలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు
- కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిందేమిటి? ఇచ్చిందేమిటంటూ ముఖ్యమంత్రి అసంతృప్తి
- బడ్జెట్‌పై శ్రీధర్ బాబు అసహనం



ప్రజా జ్యోతి వికారాబాద్

కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మేం ఏం అడిగాం... మీరు ఇచ్చింది ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ, ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు - మిగతా2లో

## కాంగ్రెస్‌లో ముసలం?

### కాంగ్రెస్ నేతల రహస్య సమావేశం

- 11 మంది హస్తం పార్టీ ఎమ్మెల్యేలు హైదరాబాద్ శివార్లలో ఓ హోటల్‌లో రహస్యంగా సమావేశం అయ్యారని పుకార్లు
- ఒక మంత్రి తమను పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేసినట్లు సమాచారం
- తమ నియోజకవర్గంలో తమకు తెలియకుండానే మంత్రి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యేలు అసహనం వ్యక్తం చేశారని వినిపిస్తోంది



2



### ఇది కేంద్ర బడ్జెట్... రాష్ట్ర బడ్జెట్ కాదు

- తెలంగాణకు ఏమిచ్చారని కొంతమంది అడుగుతున్నారు
- కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణకు భాగస్వామ్యం ఉంటుందని కిషన్ రెడ్డి వ్యాఖ్య
- ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైనది

2

## కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు



ప్రజా జ్యోతి వికారాబాద్

కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు రేవంత్ రెడ్డి. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు.. ఇక ఆగుతలేడు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పరిగి నియోజకవర్గంలోని దాస్యా నాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు. మా భూములు మాకే కావాలని ఇవాళ లగచర్లలో గిరిజన రైతులు కొట్లాడుతున్నాం అంటే - మిగతా2లో

# కాంగ్రెస్‌లో ముసలం?

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ముసలం మొదలైందని ప్రచారం జరుగుతోంది. 11 మంది హస్తం పార్టీ ఎమ్మెల్యేలు హైదరాబాద్ శివార్లలో ఓ హోటల్‌లో రహస్యంగా సమావేశం అయ్యారని పుకార్లు వస్తున్నాయి. ఒక మంత్రి తమను పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేసినట్లు సమాచారం. తమ నియోజకవర్గంలో తమకు తెలియకుండానే మంత్రి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యేలు అసహనం వ్యక్తం చేశారని వినిపిస్తోంది. బీఆర్ఎస్ నేతలకు ప్రభుత్వంలో పనులు అవుతున్నాయని, కానీ సొంత పార్టీ ఎమ్మెల్యేలకు మాత్రం ఆలస్యం చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారని తెలుస్తోంది. ఈ రూమర్స్‌పై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అలర్ట్ అయింది. మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయంపై ఫోకస్ చేస్తోందని తెలిసింది. పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఎమ్మెల్యేలకు ఫోన్ చేసి కలసి మాట్లాడుకుందామని సముదాయించారని సమాచారం.

**వాళ్లే టార్గెట్‌గా!**

రహస్యంగా భేటీ అయిన 11 మందిలో నలుగురు పాలమూరు ఎమ్మెల్యేలు అని వినిపిస్తోంది. ఫోన్ ద్వారా మరో 6 మంది ఎమ్మెల్యేలు టచ్‌లోకి వచ్చారని సమాచారం. పనులు కాకపోవడం మీద వాళ్లు అసంతృప్తి వ్యక్తం చేశారని తెలుస్తోంది. బిల్లుల విషయంలో నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తోందని ఆరోపించారని సమాచారం. ఫైనాన్స్, రెవెన్యూ ఎమ్మెల్యేలు టార్గెట్‌గా ఈ సమావేశం జరిగిందని తెలుస్తోంది. కాగా, రహస్య భేటీ సమాచారాన్ని పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఖండించారు. ఇది బీఆర్ఎస్ సోషల్ మీడియా దుష్ప్రచారమేనని ఎమ్మెల్యేలు కొట్టిపారేస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులతో అంతా సఖ్యతతో కలసి పని చేస్తున్నారని చెబుతున్నారు. పాలన చూసి ఓర్వలేకే ఫేక్ ప్రచారం చేస్తున్నారంటూ సీరియస్ అవుతున్నారు.

**10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ ప్రచారంపై స్పందించిన మల్లు రవి**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమయ్యారంటూ వచ్చిన వార్తలపై ఆ పార్టీ ఎంపీ మల్లు రవి స్పందించారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయ్యారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయన అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలను ఓ హోటల్‌లో విందుకు ఆహ్వానించారని తెలిపారు. ఈ విందు సందర్భంగా పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పలు అంశాలపై చర్చించారని చెప్పారు. అయితే, కొందరు ఎమ్మెల్యేలు పార్టీ వీడే ఆలోచనలో ఉన్నారంటూ కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

నిన్న జరిగిన ఈ సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూలు ఎమ్మెల్యే కె. రాజేశ్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో సహా పలువురు ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయినట్లు వార్తలు వచ్చాయి.

## ఇది కేంద్ర బడ్జెట్... రాష్ట్ర బడ్జెట్ కాదు

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఏమిచ్చారని కొందరు ప్రశ్నిస్తున్నారని, కానీ ఇది రాష్ట్ర బడ్జెట్ కాదని గుర్తించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన స్పందించారు. ఇది పేద ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే ప్రయోజనాలను వివరించారు. ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. పేదలు, మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ ఇది అని ఆయన అన్నారు. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్నును మినహాయించి మోదీ ప్రభుత్వం మధ్య తరగతి వారికి గొప్ప ఊరటనిచ్చిందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది అన్నారు. తెలంగాణకు ఏమిచ్చారని అడిగేందుకు ఇది కేవలం రాష్ట్ర బడ్జెట్ కాదని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణకు భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్‌లో రూ. 1.50 లక్షల కోట్లు కేటాయించారని, ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. స్టార్టప్ కంపెనీలకు రూ.10 వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారని, దీని ద్వారా తెలంగాణ స్టార్టప్ కంపెనీలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. 50 ఏళ్ల వరకు వడ్డీ లేని రుణాలతో తెలంగాణకు ప్రయోజనం కలుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణ తీసుకొచ్చినా దాని ద్వారా తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10 వేల కోట్లు రానున్నాయని తెలిపారు. అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి లబ్ధి చేకూరుతోందని ఆయన పేర్కొన్నారు.

## జాతీయ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలు కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో రుజువైంది

జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢిల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బడ్జెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

-మొదటిపేజీ తరువాయి

సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. రాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు, పథకాల ప్రాధాన్యతపై వారు చర్చించారు.

**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు తీరని అన్యాయం**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని చెప్పారు. కేంద్ర జీడీపీలో రాష్ట్రం వాటా 5 శాతంగా ఉన్నా ఆ మేరకు నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని గుర్తుచేశారు. గతంలో కంటే 12 శాతం పెరిగినా రాష్ట్రంపై చిన్నచూపు చూడటానికి రాజకీయ కారణాలే కారణమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా కూడా రాష్ట్ర ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు. బీహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం కక్ష సాధింపు కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కలు పలుమార్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సహా కేంద్ర మంత్రులను కలిసి రూ.1.63 వేల కోట్ల సహాయం కోసం అడిగారని తెలిపారు. మెట్రో-2 ప్రాజెక్టు 76.4 కిలోమీటర్ల విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17.212 కోట్లు కేటాయించాలని కోరగా రూపాయి కూడా ఇవ్వలేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు.

ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు %జూపీూ% కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా అన్యాయం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ నది హైదరాబాద్‌లో 55 కి. మీ ప్రవహిస్తోందని చెప్పారు. మురుగు కూపంగా మారిన ఈ నది పునరుజ్జీవం కోసం రూ.4 వేల కోట్లు అడిగితే కేంద్రం నిరాశ పరిచిందని మండిపడ్డారు. బీజేపీ దృష్టిలో మాత్రం దేశమంటే ఎన్నికలు జరుగబోయే రాష్ట్రాలు మాత్రమే అని చెప్పారు. సమాఖ్య స్ఫూర్తిని విస్మరిస్తూ.. ప్రతి బడ్జెట్‌లోనూ ఇదే ధోరణిని అవలంభిస్తున్నారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు.

ఈసారి బీహార్‌పై వరాల జల్లు కురిపించారన్నారు. పెద్దన్నలా అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన నైతిక బాధ్యతను విస్మరించి.. కొన్ని రాష్ట్రాలపైనే ప్రేమను చూపిస్తురని విమర్శించారు. తలసరి ఆదాయం, వృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణకు మొండిచేయి చూపారని మండిపడ్డారు. రాష్ట్రానికి ఐఐటీ, ఐఐఎం, ఐఐఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్‌ను కేటాయించాలని కోరినా పట్టించుకోలేదని చెప్పారు. కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరినా రూపాయి ఇవ్వలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరినా విస్మరించారని చెప్పారు. పునర్విభజన చట్టంలో హామీ ఇచ్చిన ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఊసే లేదని అన్నారు. తెలంగాణలో రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరినా పట్టించుదని చెప్పారు.

గిరిజన యూనివర్సిటీకి మద్దతు ఇవ్వలేదని మండిపడ్డారు. గోదావరి-మూసీ అనుసంధానం ప్రస్తావనే లేదన్నారు. %వీ+చీ=జు+ూ% పథకం అమల్లో వెసులు ఇవ్వాలని కోరినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతిపాదనలు

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరుపుతున్నారు.

రాష్ట్ర బడ్జెట్ తయారీపై చర్చ..

తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో బడ్జెట్ 2025-26 రూపకల్పనపై ప్రాధాన్యత ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించనుంది. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వం అవసరమైన రుణాల కోసం సూచనలపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## దేశమంటే కొన్ని రాష్ట్రాలేనా..

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని తెలిపారు. దేశమంటే మట్టి కాదోయి దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరమని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అంటూ మండిపడ్డారు.

**తెలంగాణకు చోటు లేదా..**

"2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు.. 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది" అంటూ విమర్శలు గుప్పించారు.

**మరోసారి మోసపోయాం..**

కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయిందన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదన్నారు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని వ్యాఖ్యలు చేశారు. ఏడాది కాలంలో 30 సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లారని.. ఏం సాధించారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**తెలంగాణకు అన్యాయం..**

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని అన్నారు. సంకీర్ణ యుగంలో, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు స్థానిక పార్టీల మద్ధతు కీలకం అయ్యే రోజొకటి వస్తుందని కేసీఆర్ ఎప్పుడూ చెప్పేవారని తెలిపారు. కేంద్రానికి మద్ధతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్‌లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందిందని తెలిపారు. ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్‌లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారన్నారు. బిహార్‌లో మఖాన బోర్డు ఏర్పాటు, మిథిలాంచల్‌లో వెస్టర్న్ కోసి కెనాల్, ఐఐటీ పాట్నా విస్తరణ, బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. కానీ, నమ్మి 16 సీట్లలో కాంగ్రెస్, బీజేపీలను గెలిపిస్తే, ఇద్దరూ కలిసి తెలంగాణకు మొండి చెయ్యి ఇచ్చారంటూ విరుచుకుపడ్డారు. 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు.

# కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు

-మొదటిపేజీ తరువాయి

మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఇంకో నాలుగేండ్లకు ఎన్నికలు వచ్చినప్పుడు మీ దయ ఎవరికి ఉంటే వాళ్లు గెలుస్తారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు కామన్. ఇవాళ రాష్ట్రం ఏర్పడ్డాక 10 ఏండ్లు పాలించం. కేసీఆర్ చంటి పిల్లను సాదుకున్నట్లు తెలంగాణను సాదుకున్నాం.. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపాం. తండాలను గ్రామపంచాయతీలు చేశాం. కొత్త మండలాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. పరిపాలన ఫలాలు మీ ముంగిటకు రావాలని వికేంద్రీకరణ చేసుకున్నాం అని కేటీఆర్ తెలిపారు.

**ఆఖరికి సఫాయి సిబ్బందికి కూడా పైసలు పడట్లేదు**

పదేండ్ల పాటు అద్భుతంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు తీసుకెళ్లాం. రైతుబంధు లాంటి కార్యక్రమం దేశంలో ఎవరూ అమలు చయలేదు. ఓట్ల కోసం మేనిఫెస్టోలో పెట్టకపోయినప్పటికీ.. రూ. 73 వేల కోట్లు రైతు బంధురూపంలో, రూ. 28 వేల కోట్లు రుణమాఫీ రెండు దఫాలుగా చేశాం. నాట్లేసే సమయంలో రైతుబంధు నిధులు వేసేటోళ్లం. అప్పుడు టింగ్ టింగ్ మని చప్పుడు వచ్చేది.. ఇప్పుడు టకీటకీ అని వస్తాయని రేవంత్ రెడ్డి అంటున్నడు. కానీ పైసలు ఎవరికీ పడలేదు. తులం బంగారం, రూ. 2500, స్కూటీలు, స్కాలర్ షిప్స్, రైతుబంధు, ఆఖరికి సఫాయి సిబ్బందికి పైసలు పడట్లేదు అని కేటీఆర్ తెలిపారు.

**రేవంత్ రెడ్డికి తిట్ల పురాణం తప్ప ఏం రాదు**

రేవంత్ రెడ్డికి తిట్ల పురాణం తప్ప ఏం రాదు. కానీ మనకు సంస్కారం ఉంది కాబట్టి ఆయనలా మాట్లాడం. కేసీఆర్ నువ్వు కొట్టుడు కాదు.. కట్టె లేకుండా నిలబడు అంటున్నడు. సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడు. కేసీఆర్ నిలబడడం కాదు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దేశం ముందు సమున్నంగా నిలబెట్టిండు.. కేసీఆర్ కట్టె లేకుండా నిలబడుతడు.. రేవంత్ రెడ్డి కమిషన్ తీసుకోకుండా ప్రభుత్వాన్ని నడుపు దమ్ముంటే అని కేటీఆర్ సవాల్ విసిరారు.



**కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు..**

కేసీఆర్ కొడితే ఎట్ల ఉంటదో.. నీ పాత గురువు, ఇప్పుడు నీ గురువు తల్లిని అడుగు. కేసీఆర్‌కు, రేవంత్‌కు పోలికనే లేదు. కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ.. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయితే ఆగతలేదు. నీ కంటే ముందు చాలా మంది సీఎంలుగా చేశారు. కేసీఆర్ పేరును నీవు కాదు కదా.. కాంగ్రెస్ తాత జేజమ్మలు దిగివచ్చినా మరిపించలేరు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం ఈ రాష్ట్రం ఎవరు తెచ్చారంటే కేసీఆర్ అంటరు. తిట్ల పురాణం బంద్ చేయ్.. హానీమూన్ పీరియడ్ కూడా అయిపోయింది. కొత్తగా రేవంత్ రెడ్డి సీఎం అయిండు కాబట్టి ఏమన్న చేస్తడోమే అనుకున్నాం.. కానీ ఏం చేయలేదు. ఇక సినిమా ఉన్నది ముంగిట. కేసీఆర్ అసెంబ్లీకి రా అంటున్నడు రేవంత్ రెడ్డి. నీకు దమ్మంటే లగచర్లకు రా.. నీ సంగతి ఏంటో చెప్తరు.. సెక్యూరిటీ లేకుండా రా.. నీవు వస్తవో రావో తెలియదు కానీ త్వరలోనే పక్కా కొడంగల్‌కు దండయాత్రలా వస్తాం. భాజప్తా పోయి కొడంగల్‌లో మీటింగ్ పెడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

**అంబేద్కర్ ఒక వర్గానికో, ఒక కులానికో సంబంధించిన వ్యక్తి కాదు : కేటీఆర్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక వర్గానికో, ఒక కులానికో సంబంధించిన వ్యక్తి కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. పరిగి నియోజకవర్గంలోని దాస్యానాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బోధించు.. సమీకరించు.. పోరాడు.. అని చెప్పిన అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని పూర్తిస్థాయిలో ఆచరణలో పెట్టింది కేసీఆర్ మాత్రమే. ఏ విధంగా అంటే 2001లో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, తెలంగాణ వస్తే వచ్చే లాభం ఏంటో బోధిస్తూ, ఆనాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడుతూ.. 14 ఏండ్లు పోరాడి పోరాడి చివరకు అహింసాయుతమైన పద్ధతుల్లో చావు నోట్లో తలపెట్టి మీ అందరి దయతో అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ సాధించుకున్నాం. ఆ మహనీయుడికి చప్పట్లతో ధన్యవాదాలు, నివాళులు చెప్పాలి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకపోతే ఇవాళ తెలంగాణ లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచ మేధావుల్లో ఒకరిగా అంబేద్కర్‌ను ప్రపంచ దేశాలు గుర్తించాయి. హార్వర్డ్, ఆక్స్ ఫర్డ్ లాంటి యూనివర్సిటీలు పిలిచి.. 75 ఏండ్ల కిందట వారితో ఉపన్యాసాలు ఇప్పించుకున్నాయి. మన దేశంలో మాత్రం దళితులకు మాత్రమే ఆయనను ఆరాధ్య దైవంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అంబేద్కర్ ఒకళ్లకు పరిమితం కాదు. గాంధీ, నెహ్రూ కంటే ఎక్కువ మేధస్సు కలిగిన వ్యక్తి అంబేద్కర్ అని గుర్తించి, దాస్యానాయక్ తండాలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసి, ఆవిష్కరించేందుకు నన్ను పిలవడం ఆనందంగా ఉంది. దాస్యానాయక్ తండా ప్రజలకు రుణపడి ఉంటాను. దళితులకు, గిరిజనులకు మాత్రమే రిజర్వేషన్లు ఇవ్వలేదు. మన దేశంలో అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కావడం వల్ల 1952 ఎన్నికల్లోనే ఆడబిడ్డలందరికి ఓటు హక్కు కల్పించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19 వల్లే ఈ దేశంలో స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామని కేటీఆర్ తెలిపారు.

# బాసరకు కదలిన కాషాయ సైన్యం







## స్వచ్ఛభారత్ లో పాల్గొని ఘాట్లు శుభ్రం చేసిన కార్యకర్తలు

## దినమంతా స్వచ్ఛభారత్ కార్యక్రమంలోనే గడిపిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**బాసర ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి) :** బాసర వసంత పంచమి వేళ బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రభుత్వం ఏర్పాట్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రభుత్వ వైఖరి పై మండిపడుతూ తమ పుణ్యక్షేత్రాన్ని తామే కాపాడుకుంటామని స్వచ్ఛభారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పిలుపుతో ముధోల్ నియోజకవర్గం నుండి పెద్ద మొత్తంలో బిజెపి కార్యకర్తలు బాసర అమ్మవారి క్షేత్రానికి చేరుకున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు వారు విధుల్లో నిమగ్నమై ఘట్ల వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ఎమ్మెల్యే వారితో కలిసి పనిచేయడంతో పాటు అక్కడే మధ్యాహ్నం వరకు ఉండి కార్యకర్తలతో కలిసి ఘట్ల వద్ద భోజనం చేశారు. ఎమ్మెల్యే పటేల్ స్వచ్ఛభారత్ కు మద్దతుగా అనుష కన్స్ట్రక్షన్స్ ముందుకు వచ్చి పనులు చేపట్టింది. అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక రావడంతో ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు, బాసర పంచాయతీ కార్మికులు పారిశుద్ధ పనుల్లో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే రామారావు పటేల్ పిలుపునిచ్చిన స్వచ్ఛభారత్ తో బాసర గోదావరి ఘాట్లు శుభ్రమై, నది తీరాన కొత్త కళ వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర అమ్మవారి పుట్టిన రోజైన వసంత పంచమి వేళ ఏర్పాట్లపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. హిందువుల పండుగ అంటే చిన్న చూపా, అని మండిపడ్డారు. ఆలయ అధికారి యంత్రాంగం పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్క పిలుపుతో కదిలి వచ్చిన బిజెపి కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇకనైనా బాసర ఆలయ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపకూడదన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ పాలనలో ఇదే పరిస్థితి ఉందని, కా ంగ్రెస్ ప్రభుత్వంబాసర ఆలయ అభివృద్ధిపై దృష్టిసాధించాల్సిందిగా కోరారు.

## గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన



**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 01 ( ప్రజాజ్యోతి ) :** శనివారం నిర్మల్ సోఫినగర్ కేజీబీవిలో విద్యార్థులకు బాల్య వివాహాలు, గుడ్ టచ్- బ్యాడ్ టచ్, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 45 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1098, 181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ మురళి, జిసిడిఓ సలోమి కరుణ, కేజీబీవీ ఎస్ఓ సుజాత, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, మౌనిక లు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలో శనివారం జరిగిన కొట్టాల పోచమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎఎంసి చైర్మన్ రుక్మన్ సింగ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైసమ్మ జాతర ఘనంగా నిర్వహించాలి



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి):** బొక్కలగుట్ట ప్రాంతంలో ఈనెల 14నుండి జరిగే గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జాతర కమిటీ ప్రతినిధులతో కలిసి జాతర గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15, 16 తేదీలలో జరిగే మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, హ్యాపీ భద్రతల పరిరక్షణ దిశగా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు పెద్ది భార్గవ్ పటేల్, గంజి రాజన్న ఆదివాసీ నాయకులు, సాంస్కృతిక కళాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేస్నేని రాజన్న, మనుమతుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే జైనూర్ లో కార్డెన్ సర్చ్





### జైనూర్ సిఐ రమేష్

**జైనూర్ ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల్ కేంద్రంలోని నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ చేపడుతున్నామని జైనూర్ సీఐ రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు అదేశాల మేరకు జైనూర్ మండల కేంద్రంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ.. జైనూర్ మండల కేంద్రంలోని పలు కాలనిల్లోని ఇంటింటికి తనిఖీలు చేపట్టగా, సరైన ధ్రువపత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, నేరాల నియంత్రణకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్డెన్ సెర్చ్ లో జిల్లాలోని ఇద్దరు సీఐలు, 6 మంది ఎస్సైలతోపాటు 67 మంది సిబ్బందితో తనిఖీలు చేశామన్నారు.

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌కు కేటీఆర్ సత్కారం



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 01 (ప్రజాజ్యోతి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుద ర్శన్ ను ఆత్మీయ సన్మానం చేశారు. శనివారం హైద రాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బి ఆర్ఎస్ పార్టీ తరపున శాలువా, మెమొంటో తో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవీకాలం ఐదు సంవత్సరాలు ముగియడంతో బి ఆర్ఎస్ పార్టీ తరపున సేవలందించినందుకు గాను శాలువాతో సత్కరించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 01(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో విద్యార్థులు యువత పెడదారిన పట్టకుండా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు వాడకుండా భావి జీవితాన్ని మార్గ నిర్దేశనం చేస్తూ 'మత్తు'కు బానిసలు కావొద్దని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు శనివారం రోజున అచలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు గ్రామపంచాయతీ పరిధిలోని యువతకు అచలాపూర్ గ్రామానికి చెందిన యువకుడు దుద్దిల్ల విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో తాండూర్ పోలీసుల సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు వడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే, వీరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ ఇతరుల పై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపి స్తున్నాయని తల్లిదండ్రు లదే బాధ్యత అని పిల్లల కదలికల పై దృష్టి పెట్టా లని పిల్లల కదలికలను తల్లిదండ్రులు గమనిం చాల్సిన అవసరం ఉం దని ఒకసారి వ్యసనాల బారిన పడితే వాటి నుంచి తప్పించు కునేందుకు శ్రమించాల్సి వస్తుందని ఒత్తిడి కారణంగానో ఒంటరితనం భావనతో కొందరు చెడు స్నేహాలతో మరికొందరు ఈ ఊబిలోకి దిగుతున్నారని ఒక్కసారి మద్యం గంజాయి తాగితే మనసుకు దాని పట్ల ఆకర్షణ పెరిగిపోయి మానసిక సంఘర్షణకు లోనవుతుంటారని మెదడును ఉత్తేజపరిచే మద్యం గంజాయి క్రమంగా దానికి బానిసను చేస్తుందని తర్వాత మెదడు చురుకుదనం కోల్పోయి మానసిక పరిస్థితి ఆందోళనకరంగా మారుతుందని తెలిపారు ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరూ ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమానికి సభాదక్షత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి వహించగా అతిథులుగా తాండూర్ మండల విద్యాధికారి ఎస్ మల్లేశం తాండూర్ ఎస్సై కుమారస్వామి బెల్లంపల్లి డివిజన్ ఎక్సైజ్ ఎస్సై ఎం వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి కల్పన పాఠశాల సలహాదారులు సిహెచ్ విజయ్ కుమార్ వివాహకులు దుద్దిల్ల విష్ణువర్ధన్ అభినవ సంతోష్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


सत्यमेव जयते

సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

సామాజిక న్యాయం మరియు సాధికారత డిపార్ట్‌మెంట్
ప్రకటించింది

షెడ్యూల్డ్ కులాలకు స్కాలర్‌షిప్‌లు

2024-25 సంవత్సరానికి SC విద్యార్థుల కోసం పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల పథకాల కింద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి

**అర్హత**
- తల్లిదండ్రుల/సంరక్షకుల వార్షిక ఆదాయం **రూ. 2.50 లక్షలకు** మించకూడదు
- గుర్తింపు పొందిన కళాశాలలు/పాఠశాలల్లో కోర్సులు చదువుతున్న విద్యార్థులు

**స్కోప్**
- 11వ తరగతి నుండి అన్ని గుర్తింపు పొందిన కోర్సులు
- దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం/కేంద్రపాలిత ప్రాంతం ఆమోదించి ధృవీకరిస్తుంది
- పేద కుటుంబాల కవరేజ్

**ఎన్‌టైటిల్‌మెంట్**
- తప్పనిసరి తిరిగి చెల్లించలేని రుసుములు (ట్యూషన్ ఫీజుతో సహా)
- సంవత్సరానికి **రూ. 2500 నుండి రూ. 13500** వరకు విద్యా భత్యం
- దివ్యాంగ్ (ప్రత్యేక సామర్థ్యం ఉన్న) విద్యార్థులకు 10% అదనపు భత్యం

- విద్యార్థులు వారి వారి రాష్ట్ర స్కాలర్‌షిప్ పోర్టల్‌లలో దరఖాస్తు చేసుకోవాలి
- విద్యార్థికి చెల్లుబాటు అయ్యే మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ (UID), ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతా, ఆదాయ ధృవీకరణ పత్రం మరియు కుల ధృవీకరణ పత్రం ఉండాలి.

ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి

- పథకం మార్గదర్శకాలు మరియు వివరణాత్మక అర్హత ప్రమాణాలు క్రింద పేర్కొన్న లింక్‌లో అందుబాటులో ఉన్నాయి

http://socialjustice.gov.in/schemes/25

cbc38101/11/0038/2425

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం



:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు

**గద్వాల ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):** మహిళలు ,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీస్ షి టీమ్స్ ను సంప్రదించి వేధింపుల నుండి విముక్తి పొందాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం పోలీస్ షి టీం బృందాలు జిల్లా లో పర్యటిస్తూ బస్ స్టాండ్ లు,రైల్వే స్టేషన్ లు,విద్య సంస్థలు,గ్రామ స్టేజీలలు నిఘా ఉంచడం జరుగుతుందని ఎక్కడైనా విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు



వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల,పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా పోలీస్ షీ టీమ్ ను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు.షీటీమ్స్ ద్వారా పాఠశాలలు,కలశాల లో అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ జనవరి మాసంలో 81హాట్స్పాట్స్ విజిట్ చెయ్యడం జరిగిందనీ,వేధింపులకు సంబందించి 03 పిర్యాదులు రాగా 02 ఎఫ్ ఐ ఆర్ కేసులు నమోదు చేసి నిందితులను రిమాండ్ చెయ్యడంతో పాటు మరో ఇద్దరికి కౌన్సిలింగ్ చెయ్యడం జరిగిందనీ అన్నారు.అబ్జర్వేషన్ లో భాగంగా అమ్మయిలు మహిళలను వేదిస్తున్నటువంటి ఆకతాయిలను పబ్లిక్ ప్లేసెస్




అయినటువంటి బస్టాండ్స్, స్కూల్స్,రైల్వేస్టేషన్,కాలేజెస్ దగ్గర 18 మందిని రెడ్ హ్యాండెడ్ పట్టుకొని17మందిపై పెట్టి కేసులు నమోదు చేశామని,జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ పబ్లిక్ ప్లేసెస్,రైల్వే స్టేషన్,డిగ్రీ కాలేజీ లో,ఇంటర్ కాలేజి,స్కూల్స్ ,పబ్లిక్ గాథరింగ్ ప్లేసెస్ లో మొత్తం"13"అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు.మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎవరైనా వేధింపులకు గురైన షి టీమ్ ను నేరుగా సంప్రదించలేని వారు "8712670312" ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## ఫైనల్ క్రికెట్ మ్యాచ్ తిలకిస్తున్న.. అండపల్లి రామకృష్ణారెడ్డి సోదరులు



### ఉత్సాహభరితంగా మారిన ఎన్టీఆర్ స్టేడియం

### ఫైనల్ మ్యాచ్ తిలకించడానికి వేలాదిగా తరలివచ్చిన క్రికెట్ అభిమానులు



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రతి ఏటా జనవరి మాసంలో నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సి వి కె అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ అచ్చంపేట పట్టణంలో నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. శనివారం ఫైనల్ మ్యాచ్ సందర్భంగా అనుష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అండపల్లి సోదరులు జలంధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి స్పాన్సరింగ్ చేస్తూ మొదటి బహుమతి 5 లక్షల రూపాయలు రెండో బహుమతి మూడు లక్షల రూపాయలు మూడో బహుమతి లక్షా నర రూపాయలతో పాటు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ 50 వేల రూపాయలు అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో బహుమతి ప్రధానం చేయనున్నారు. కాగా అచ్చంపేట పట్టణంలో ఫైనల్ మ్యాచ్ తిలకించడానికి జలంధర్ రెడ్డి సోదరులు ముఖ్య అతిథులుగా హాజరై, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు తో కలిసి ఫైనల్ మ్యాచ్ వీక్షించారు. ఫైనల్ మ్యాచ్ క్రికెట్ తిలకించడానికి క్రికెట్ అభిమానులు ఉమ్మడి జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చి ఫైనల్ మ్యాచ్ వీక్షించడంతో ఎన్టీఆర్ స్టేడియం ఉత్సాహభరితంగా మారింది. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి అండపల్లి జలంధర్ రెడ్డి సోదరులు ప్రత్యేక కాన్వయి లో స్టేడియం చుట్టూ కలియ తిరుగుతూ ప్రేక్షకులకు ఫైనల్ ఆడుతున్న క్రికెట్ లీగ్ ప్లేయర్లకు అభివాదం చేస్తూ గ్రౌండ్ చుట్టూ తిరుగుతూ ఆకర్షణీయంగా నిలిచారు

## సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు





### ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ ,జలంధర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని బాలికల కళాశాల మరియు బాయ్స్ కో ఎడ్యుకేషన్ కళాశాలలో సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మాచారం గ్రామ శ్రీమంతుడు జలంధర్ రెడ్డి హాజరయ్యారు, అనంతరం కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో భాగంగా విద్యార్థినిలకు భోజనం వడ్డించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతాన్ని దేశ విదేశాల్లో పేరు తెచ్చే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ చైర్మన్ రజిత అంతటి మల్లేష్, విద్యార్థినిలు ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం అడ్డాకుల మండలంలోని పొన్నకల్ గ్రామంలో కామన్ కమ్యూనిటీ హాల్ షెడ్డు నిర్మాణం, సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. అనంతరం అడ్డాకుల ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించిన నూతన అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, డిసిసి కార్యదర్శులు లక్ష్మీనారాయణ, విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, అడ్డాకుల మండల అధ్యక్షులు తోట శ్రీహరి, నాయకులు దోనూరు హేమ వర్ధన్ రెడ్డి, దశరథ రెడ్డి, రవీందర్ రెడ్డి, వేఘనాథ్, ప్రేమ్ కుమార్, బుచ్చన్న గౌడ్, రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి మహోత్సవాలు

**గద్వాల ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి మహోత్సవం పద్మశాలీలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.మాఘశుద్ధ తదియలు శనివారం ఉదయం 6:30 గంటలకు భక్త మార్కండేయ స్వామి వారికి అభిషేకము,అర్చన,మహా మంగళహారతి పూజలు నిర్వహించి భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదములు అందజేశారు.అనంతరం సమస్త పట్టణ పద్మశాలి కుల బంధువులు,బంధుమిత్రులు కలిసి పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు నామాల శ్రీకాంత్ వారి కమిటీ ఆధ్వర్యంలో,పద్మశాలీయ పతాకావిష్కరణ గావించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు భక్త మార్కండేయ స్వామి వారి శోభ యాత్ర అంగరంగ వైభవంగా పద్మశాలి మహిళా మణులు,బాలికలు కోలాటాలతో,భజనలు,మంగళ వాయిద్యాల మధ్యలో రాజా వీధి నుండి రాతి బురుజు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వరకు శ్రీ భక్త మార్కండేయ స్వామి శోభయాత్ర పద్మశాలీలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో





జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిపాటి వెంకటేష్,పట్టణ పద్మశాలి సేవా సంఘం ఉపాధ్యక్షులు మహంకాళి శ్రీనివాసులు,దామ విజయభాస్కర్,ప్రధాన కార్యదర్శి చిలివేరి సాయిబాబా, చిలువేరి సురేష్,మంత్రి సురేష్,దూడెం శ్రీనివాసులు,అక్కల శ్రీనివాసులు,పుట్ట శ్రీనివాస్ ఆర్య,పి.కృష్ణ,శాఖ యాదగిరి,ఏరువ రామస్వామి,గద్వాల పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అక్కల కుమార్,చిలువేరి వెంకటేష్,మహంకాళి శ్రీధర్,సూర శ్రీధర్, చిలువేరి రాకేష్,ఏరువ పరుశురాం,పట్టణ పద్మశాలి మహిళలు,పట్టణ పద్మశాలి కుల బంధువులు పాల్గొని విజయవంతం చేశారు.

## మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కృషి

### కమిషనర్ పి.చంద్రశేఖర రావు

**అలంపూర్, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి) :** మున్సిపాలిటీలో నెల కొన్న సమస్యలను తెలుసుకొని వాటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ పి.చంద్రశేఖర రావు తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన శనివారం ప్రజా జ్యోతితో మాట్లాడారు. ఇదివరకు హైదరాబాద్ సెక్రటేరియట్ లో ఏఎస్ఓ గా పనిచేస్తూ ప్రమోషన్ మీద అల్లంపూర్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకు న్నట్లు ఆయన తెలిపారు. వార్డుల వారీగా సమస్యలు తెలుసు కునేందుకు సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రస్తు తం తాగునీటి సమస్య, వీధిలైట్ల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపల్ అభివృద్ధి కోసం వ చ్చిన నిధుల వివరాలు, జరుగుతున్న అభివృద్ధి పనులు వంటి విషయాలు తెలుసుకోవాల్సి ఉందన్నారు.

## వసంత పంచమి ఉత్సవాలను జయప్రదం చేయాలి

### శ్రీ జోగులాంబ సేవా సమితి

**అలంపూర్, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో వెలసిన జోగులాంబ దేవి వసంత పంచమి ఉత్సవాలను జయప్రదం చేయాలని శ్రీ జోగులాంబ దేవి సేవాసమితి భక్తులను కోరారు. ఈనెల మూడో తేదీన కన్నుల పండుగగా భారీ ఊరేగింపు ఉంటుందన్నారు. అలంపూర్ పట్టణంలోని టూరిజం అతిథి గృహంలో జోగులాంబ సేవా సమితి అధ్యక్షులు బండి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో బండి శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యక్షులు వెంకన్న బాబు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ జితేందర్ గౌడ్, రైతు సంఘం నాయకులు వెంకటనారాయణ రెడ్డి, నాగార్జున రెడ్డి, వివేకానంద యూత్ అధ్యక్షులు బుజ్జి యాదవ్, కార్యదర్శి సంజీవ నాయుడు, ఆర్యవైశ్య సంఘం నాయకులు రమేష్ గుప్తా, బండి శివకుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ జోగులాంబ దేవి వసంత పంచమి ఉత్సవాలను సేవా సమితి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా సొంతంగా జోగులాంబ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ






ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, ఆలయ అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఆలయానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న వసంత పంచమి ఉత్సవాలకు ప్రభుత్వం సహకరించడం లేదన్నారు. 6000 మంది భక్తులకు కేకే సత్యం ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అధికార పార్టీ నాయకులే ఈవో పై అవినీతి ఆరోపణలు చేసిన, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆలయాల ప్రభావం తగ్గించే విధంగా పత్రికల్లో ప్రకటనలు ఇవ్వకూడదని, ఏవైనా తప్పు జరిగి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల నుండి వచ్చే భక్తులకు, ప్రజలకు సమాచారం ఇచ్చి ఈ ఉత్సవాల్లో పాలుపంచుకునే విధంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల మూడో తేదీ ఉదయం 9 గంటల నుండి శ్రీ గంటలేశ్వర స్వామి ఆలయం నుండి ఊరేగింపు ప్రారంభమవుతుందన్నారు. ఈ ఊరేగింపులో అమ్మవార్ల స్వరూ పాలు, శివసత్తులు, మహిళా భక్తులు కలశాలతో ఊరేగింపులో అధికంగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఊరేగింపు అనంతరం అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించి దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. జోగులాంబ జాతరగా పిలువబడే వసంత పంచమి ఉత్సవాలకు ప్రముఖులు, ప్రజలు, భక్తులు, అధికారులు సహకరించాలని కోరారు. ఆలయాలకు సంబంధించిన అభివృద్ధి పనులతో పాటు అలంపూర్ పట్టణంలో ఉపయోగపడే పనుల విషయంలో తమ వంతు కృషి చేస్తామని జోగులాంబ సేవా సమితి అధ్యక్షులు బండి శ్రీనివాసులు తెలిపారు. సమావేశంలో మాధవి శీను మాత, నాయకులు నాగమల్లయ్య, రంగస్వామి, సుంకన్న, నారాయణ, ఈశ్వరయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఆరోగ్యకర సమాజ అభివృద్ధికి కృషి చేయాలి

### - డైరీ ఆవిష్కరణ చేసిన లోకల్ బాడీ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి, ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి):** జర్నలిస్టు ఆరోగ్య సమాజ అభివృద్ధికి కృషి చేయాలని లోకల్ బాడీ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు ఐజేయు నూతన డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం వృత్తి పవిత్రమైనదని, సేవా రంగానికి సంబంధించినదని ప్రజలను మేల్కొల్పే కథనాలను ప్రచురించాలని ఆయన సూచించారు. ఆరోగ్యకరమైన సమాజానికి ప్రజలకు ఉపయోగపడే అనేక అంశాలను తెలియజేయాలని ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తతో కథనాలను ప్రచురించాలని చెప్పారు. గత 30 ఏళ్లుగా టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ డైరీని ఆవిష్కరిస్తూ వస్తూ ఉందని ఈ డైరీ రోజువారీగా ప్రచురించే కథనాలను ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ కొత్త పద్ధతిలో స్టోరీలు రాసేందుకు జర్నలిస్టులకు ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం సంఘాలు పనిచేస్తాయని గుర్తు చేశారు.

**జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వాలకు వారధులు**

**- రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్...** ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానకర్తలుగా వారదులుగా జర్నలిస్టులు పనిచేస్తారని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అన్నారు.



ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు ప్రజల మధ్య సంబంధాలు కొనసాగిస్తూ ప్రజా చైతన్యానికి అనేక కథనాలు రాస్తూ మేలుకొలుపుతారన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం సంఘం పనిచేస్తుందని అనేక సంఘటనలు వాస్తవాలు కథనాలు సరైన ఆలోచనలు సత్యాలను సమాజం కోసం కచ్చితత్వాన్ని ప్రజలకు అందిస్తూ సేవ చేస్తున్న వారు జర్నలిస్టులనీ పేర్కొన్నారు. ప్రతి ఏడాది జిల్లాలోని ముఖ్యమైన అధికారులకు డైరీలు అందజేస్తున్నామని అన్నారు.

**జర్నలిజం పవిత్రమైన వృత్తి- డీపీఆర్వో సీతారాం ...**జర్నలిజం పవిత్రమైన వృత్తి అని ఈ పవిత్రమైన వృత్తిలో మనమందరం కలిసి నడుద్దామని వనపర్తి డి పి ఆర్ ఓ వెల్లడించారు. శనివారం టి యు డబ్ల్యు జే ఐ జే యు డైరీని ఆయన ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం పవిత్రమైనదని అలాంటి వృత్తిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయేలా మన కథనాలు ఉండాలని పథకాల మన



రాసిన కథనాల వల్ల అంతిమంగా ప్రజలకు మేలుకొలుపు విధంగా ఉండేలా రాయాలన్నారు. రోజువారీగా మన పనితనాన్ని ప్రతిబింబించేందుకు ఎప్పటికప్పుడు నెమరు వేసుకొని మరింత ముందుకు సాగేందుకు జర్నలిస్టులకు డైరీ ఉపయోగపడుతుందన్నారు. వృత్తి లో మేలుకొలుపు కోసం డైరీ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి డి మాధవరావు, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, పౌర్ణ రెడ్డి, కొంతం ప్రశాంత్, కొండన్న యాదవ్, రాజేందర్, మాజీ పట్టణ అధ్యక్షులు బి లక్ష్మణ్, నా కొండయ్య యాదవ్, బి విజయ్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షుడు రవికాంత్, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి ద్వారపోగు మన్యం, ఎస్వీ రమేష్, టి అరుణ్ రాజ్, ఎలక్ట్రానిక్ మీడియా ఎన్ టివి అంజి, బి ఆర్ కే టి వి వహీద్, నరసింహ రాజు, బిగ్ టీవీ అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ అధికారిని జయదేవ్ ని సస్పెండ్ చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్**




**మంగపేట, పిబ్రవరి01(ప్రజా జ్యోతి ):**జిల్లాలోనే మారుమూల ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులను అక్రమ డిప్యుటేషన్ చేస్తున్న జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ ని సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం నుంచి అధికారులకు ఎన్నోసార్లు తెలియజేసిన గాని అధికారులు ఇప్పటివరకు ఎందుకు పట్టించుకోవడంలేదని అన్నారు అధికారులు నిద్రపోతున్నారా లేకపోతే దున్న పోతు మీద వర్షం పడినట్టు చూస్తున్నారు అనీ ఆయన డిమాండ్ చేశారు గత నుంచి అనేకసార్లు చెప్పినా జిల్లా సైన్స్ అధికారికి జయదేవ్ ని ఎందుకు సస్పెండ్ చేయలేదని వారు ప్రశ్నించారు చలగాటం ఆడుతున్న జిల్లా సైన్స్ ఆఫీసర్ జయదేవ్ ని సస్పెండ్ చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులను సమీకరణ చేసి జిల్లా విద్యాశాఖ డిఈవో కార్యాలయం ముట్టడి కార్యక్రమం పెద్ద ఎత్తున పెడతామని వారి డిమాండ్ చేశారు.

# కులాంతరవివాహం చేసుకున్న వారిభద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి

**రాజమల్ల సుకుమార్ తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు**



**మంగపేట, పిబ్రవరి, 01(ప్రజా జ్యోతి ):** తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో జరిగిన కులదూరంకార హత్యను తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని గత ఐదు నెలల క్రితం దళితుడేనా వడ్లకొండ కృష్ణ మరియు బిసి కులానికి చెందిన భార్గవి కులాంతర వివాహం చేసుకున్నారు దీంతో తమ కుటుంబ పరువు పోయిందనే నెపంతో భార్గవి కుటుంబ సభ్యులు కృష్ణాను హత్య చేశారు ఈ నిందితులపై గతంలో అనేక కేసులున్నాయి వీరిని అరెస్టుతోనే సరిపెట్టకుండా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి కఠిన శిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భార్గవికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు భద్రత కల్పించాలని కృష్ణ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా కమిటీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టాలు ఎన్ని వచ్చినా కులాంతర్వాహం చేసుకున్న వారిపై హత్యలు దాడులు బహిష్కరణ జరుగుతున్న ప్రభుత్వాలు రక్షణ వ్యవస్థలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కులం తర్వాత చేసుకున్న వారికోసం ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని మాల మహానాడు డిమాండ్ చేస్తుంది రాష్ట్రంలో కులదూరంకార హక్కులు జరుగుతున్నాయని వీటిని కళారూపాలు ఇతర ప్రసారం సాధారణ ద్వారా ప్రజలను చైతన్య పరిచి పెట్టడం జరిగిన వెంటనే నిర్మిత కాలువలో విచారణ జరిపి వారికి భరోసా ఇవ్వాలని సుకుమార్ రాష్ట్ర ప్రభుత్వ0 ని కోరారు

# ఆర్థిక సహాయం చేసిన మొగిలిచర్ల సందీప్



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేటకు చెందిన నాయి బ్రాహ్మణ సోదరుడు కురుమిళ్ళ కృష్ణ అనారోగ్యంతోస్వర్గస్తులైనారు వారి కుటుంబానికి ఆర్థిక స్థితి దృష్టిలో పెట్టుకొని ఈరోజు నర్సంపేట లోని నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి మొగిలిచర్ల సందీప్ నాయిబ్రహ్మ పేదరికం అర్థం చేసుకొని ఒక న్యాయ బ్రహ్మ సోదరునిగా తన వంతుగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. అంతేగాక నిరుపేద నాయి బ్రాహ్మణ సోదరులను ప్రభుత్వం గుర్తించి అందరికీ డబుల్ బెడ్ ఇల్లు ఇయ్యాలని డిమాండ్ చేశారు. కుల వృత్తి చేసుకునే న్యాయబ్రహ్ములకు పించిని ఇవ్వాలని కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయి బ్రాహ్మణ సేవా జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి మరియు నర్సంపేట మండల మాజీ అధ్యక్షుడు నరసయ్య నర్సంపేట గ్రామ అధ్యక్షులు మొగిలిచర్ల రాజయ్య మరియు కార్యదర్శి రాస మల్ల రంజిత్ కుమార్ యువ నాయకులు మొగిలిచర్ల రాజు రాకేష్ రాజశేఖర్ నర్సంపేట గ్రామీణ గ్రామీణ పెద్దలు నరసయ్య సమ్మెట వెంకన్న వాస్తవులు పాల్గొన్నారు.

# స్కూల్ కు టివి అందించిన 'బెస్ట్ రన్నర్స్' సంస్థ




**దామెర, ఫిబ్రవరి 01, (ప్రజాజ్యోతి):** బెస్ట్ రన్నర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దామెర మండలం ఊరుగొండ ఎంపీపీ ఎస్ పాఠశాలకు 55" ఇంచుల ఎల్ఈడి టీవీ, అహుజా కంపెనీ సౌండ్ సిస్టం మరియు 20 డ్యుయల్ డెస్క్ బెంచ్ లను బహుకరణ చేసినారు. విద్యార్థులకు డిజిటల్ విద్య అందించేందుకు దోహద పడే విధంగా సంస్థ కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు రమేష్, శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి రాజేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై సత్యనారాయణ, ఏఏపిసి చైర్మన్ రమ, పాఠశాల ప్రధానో పాధ్యాయులు పోరిక రమాదేవి మరియు ఉపాధ్యాయులు రేణుక, శ్రీదేవి, సమత, సునీత, జయ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మూలకు పడ్డ పంచాయతీ ట్యాంకర్

## లక్షల రూపాయలు వృథా

## పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

**మంగపేట, పిబ్రవరి 01(ప్రజా జ్యోతి ):**మండలంలోని బాలన్నగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఉపయోగించే వాటర్ ట్యాంకర్ నిరూపయోగంగా రోడ్డు పక్కన టైర్లలో గాలిలేకుండా పక్కకు పడవేసి దర్శనమిస్తుంది.గత ప్రభుత్వంలో కలెక్టర్ ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ కొనుగోలు చేయించి మొక్కల సంరక్షణ కోసం ట్యాంకర్ ను ప్రతి గ్రామపంచాయతీకి కొనుగోలు చేయించారు. కానీ అన్ని రూ. లక్షలు పెట్టి ప్రజాధనాన్ని రోడ్డు మీద పోసినట్టు గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ ను రోడ్డు పక్కన



పెట్టి ఇప్పటివరకు మొక్కలకు నీరు పోయలేదంటే ట్యాంకర్ ను ఎంతగా ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. రూ. లక్షల గ్రామపంచాయతీ ధనాన్ని ఇలా వృథాగా పని లేకుండా ఖర్చు పెట్టడం దేనికని గ్రామస్తులు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకర్ కు పెట్టిన ఖర్చుతో ఒక వాడలో సీసీ రోడ్ వేయ్యొచ్చని, ఇలా వృథాగా మూలనపడవేసే వాటికి ఖర్చు చేయడం దేనికని అవేదన చెందుతున్నారు. ట్యాంకర్ కొనుగోలు చేసినప్పటి నుండి అదే గ్రామంలో రోడ్డు పక్కన టైర్లల్లో గాలి తగ్గిపోయి తుప్పు పట్టి అలానే ఉంది తప్ప దానితో ఇప్పటివరకు పని చేయించలేదని గ్రామస్తులు వాపోతున్నారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలు చనిపోతున్నా ఒక్కరోజు కూడా ట్యాంకర్ తో నీళ్ళు పోసిన పాపాన పోలేదని.. అలాంటప్పుడు ఈ ట్యాంకర్ ఎందుకు కొనుగోలు చేశారో అధికారులు సమాధానం చెప్పాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇకనైన ట్యాంకర్ ను ఆ రోడ్డు పక్కనుండి తీసి మొక్కల పెంపునకు నీళ్ళు పట్టడానికి ఉపయోగించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల నడ్డివిరిచిన కేంద్ర బడ్జెట్

**బడా కార్పొరేట్ శక్తుల భరోసా ఇచ్చిన కేంద్ర బడ్జెట్**

**కేంద్ర బడ్జెట్ నిరసిస్తూ బడ్జెట్ పత్రాల దహనం**


**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద బడ్జెట్ పత్రాలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ నాయక్, సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి మాట్లాడుతూ. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని, ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు .ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ గారూ, దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం పదిసంవత్సరాలనుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వంలీ. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు .ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందని అన్నారు తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది. కేంద్ర జీడీపీకి 5.1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయిందని ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం




దారుణమని అన్నారు . రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ చేసిందేం లేదు అని కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని .బిజేపీ పార్టీ తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని .కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది.ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారు.బిహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు,మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ,బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు అని అన్నారు తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలని అన్నారు ఈ కార్యక్రమం లో ప్రజసంఘాల నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్, పుచ్చాకాయల కృష్ణ రెడ్డి, గడ్డమీద బాల కృష్ణ, కంది కొండ రాజు, శ్రీనివాస్ రెడ్డి బుర్రి ఆంజనేయులు, పిండి రాములు నర్సింహా రెడ్డి, సుధాకర్ ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న ఇప్ప సతీష్,సారయ్య,కార్తీక్ అనిల్ విలియం,నెహ్రూ మల్లయ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి....**ధర్మారం గ్రామానికి చెందిన బహుజన బాంధవుడు, సామాజిక విప్లవ నాయకుడు, పేద ప్రజల ఆశాజ్యోతి, రాజ్యాధికారం లక్ష్యంగా ముందుసాగిన పోరాటయోధుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ మాజీ అధ్యక్షులు చెప్యాల ప్రభాకర్ జనవరి 14న పరమపదించినారని తెలుసుకొని వారి స్వగృహానికి విచ్చేసి ఘన నివాళులు అర్పించిన హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ముల్కనూర్ సహకార సొసైటీ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి .ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాల్లో పల్లె పల్లెనా బహుజన సిద్ధాంతాన్ని , పూలే ఆలోచన విధానాన్ని,అంబేద్కర్ రాజ్యాధికార లక్ష్యాన్ని, కాన్సిరాం పని విధానాన్ని పునికి పుచ్చుకొని పేద ప్రజల్లో నిలిచిపోయిన బహుజన సామాజిక విప్లవ కెరటం చెప్యాలా ప్రభాకర్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచినటువంటి బహుజన అంబేద్కర్ విప్లవ నాయకుడు చెప్యాల ప్రభాకర్ అని అన్నారు .తర్వాత పూలమాలతో ప్రభాకర్ ఫోటోకి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ కుటుంబ సభ్యులు,చెప్యాల ప్రకాష్,ధర్మారం గ్రామ శాఖ



అధ్యక్షుడు బొక్క దావీదు, మాజీ సర్పంచ్ పప్పు పోచయ్య, కాంగ్రెస్ నాయకులు చందర్ రావు,గూడెల్లి నాగరాజు ,సల్ల కిరణ్,ఎలబాక సురేష్ ,అందే సాల్మన్ ,కాదాసు మైసయ్య, కొత్తకొండ మాజీ ఎంపీటీసీ కంకల సమ్మయ్య, కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్య , ముల్కనూర్ సొసైటీ కమిటీ సభ్యురాలు కంకల భాగ్య సదానందం,ముల్కనూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య మంగ రామచంద్ర మాడుగుల సంపత్ , జోడుముంతల వెంకటస్వామి , మాజీ సర్పంచ్ సిద్ధమల్ల శ్రీనివాస్ రజిత, లక్ష్మణ్ నాయక్, వనష్,సిద్ధమల్ల రాజమౌళి సహకార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'డిస్నీల్యాండ్' లో ఘనంగా ఇంట్రామురల్ క్రీడోత్సవాలు.



**దామెర, జనవరి 31, (ప్రజాజ్యోతి):** 29, 30,31 వ తేదీలలో దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ ఇ-టెక్నో స్కూల్ లో ఎంతో అట్టహాసంగా పాఠశాల యాజమాన్యం ఇంట్రామురల్ క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని 850 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఎంతో క్రమశిక్షణతో వివిధ రకాల ఆటల పోటీలలో పాల్గొన్నారు. పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య గారు జాతీయ జెండాను, దయ్యాల సదయ్య గారు పాఠశాల జెండాను ఎగరవేశారు. బాలుగు లక్ష్మీనివాసం, డైరెక్టర్లు బి శోభారాణి, దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్ గార్లు స్పోర్ట్స్ కాగడాని వెలిగించి విద్యార్థులకు అందించి రంగురంగుల బెలూన్లను గాలిలోకి ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్స్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు ఎంతో ముఖ్యమని ఎవరైతే ఆటలకు దగ్గర అవుతారో వారు రోగాలకు దూరం అవుతారని విద్యార్థుల మధ్య ఐక్యత సోదర భావం పెరుగుతుందని గెలుపోటములు సహజమని ఓటమి గెలుపుకు నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ బి. రాజకుమార్, పి.తిరుపతిరెడ్డి, టి.శ్రీనివాస్, వై.శివాజీ మరియు డి. సునీత గార్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

# భాజపా జిల్లా అధ్యక్షుడి రేసులో మోరే రవీందర్ రెడ్డి



**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడి రేసులో మోరే రవీందర్ రెడ్డి దూసుకెళుతున్నట్లు సమాచారం. విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలే లక్ష్యంగా ఏబీవీపీలో క్రియాశీలకంగా పని చేసిన రవీందర్ రెడ్డి బీజేవైఎం, బిజెపి పార్టీలలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన బిజెపి పార్టీ పటిష్టతకు నిరంతరం శ్రమిస్తూ..నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ..ప్రజల హృదయాలను గెలుచుకున్న ఆయనకు బిజెపి జిల్లా అధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తే పార్టీ మరింత బలోపేతమై జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాలలో కమలం జెండా ఎగురవేయడం ఖాయమని భావిస్తున్న అధిష్టానం ఆయన వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలియ వచ్చింది. కాగా బిజెపి జిల్లా అధ్యక్షుడి రేసులో ఐదుగురు ఉన్నట్లు సమాచారం.

# వేల గొంతుల లక్ష డప్పుల సభను విజయవంతం చేయండి



**చలో హైదరాబాద్ గోడపత్రిక ఆవిష్కరించిన నాయకులు**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి....** భీమదేవరపల్లి మండల లోనీ ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం వేల గొంతులు లక్షల డబ్బులు బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 7న హైదరాబాదులో జరిగే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకట స్వామి మాదిగ ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య , మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసి సబ్బండ సామాజిక వర్గాలకు ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత మందకృష్ణ మాదిగది . హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతుల లక్షల డప్పులకార్యక్రమాన్ని భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామ మాదిగ ఉద్యమకారులు ప్రతి ఇంటి నుండి ఒక డబ్బు తీసుకొని ఊరుకో బస్సు పెట్టుకుని సద్ది కట్టుకొని హైదరాబాద్ చేరుకొని వేల గొంతుల లక్షల డబ్బుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో రేణి కుంట్ల బిక్షపతి మాదిగ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కండే సుధాకర్ ,అంబేద్కర్ సంఘ నాయకులు కాంగ్రెస్ నాయకులు గజ్జల సురేష్ ,తాళ్లపెల్లి ఆశీర్వాదం, శిఖ సురేష్, బుగ్గ సుధీర్ ,మాడుగుల వీ ం స్వామి ,మాడుగుల పోచయ్య, మాడుగుల బాబు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఐలయ్య కు సన్మానం



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 1,** సీనియర్ ప్రజాపక్షం మండల పాత్రికేయుడు కాట్రేవుల ఐలయ్య కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా శనివారం ప్రెస్ క్లబ్ యందు యాదవ సంఘం మండల అధ్యక్షులు కాట్రేవుల కుమార్ యాదవ్ జిల్లా డివిజన్ కమిటీ అధ్యక్షులు చిలుకల రాయకమురు యాదవ్ లు శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కాట్రేవుల ఐలయ్యకు రానున్న రోజులలో మరిన్ని అవార్డులు అందుకోవాలని వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరి నరేష్ నక్క భాస్కర్ గజ్జి రవి భాషా బోయిన రాయకమురు వేముల హరీష్ వద్నాల పర్వతాలు బురి రమేష్ గొర్రె రాజయ్య చిగురు రాజకుమార్ కంచర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఓట్ల లెక్కింపు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి





**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**అర్జల భావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదాము పరిశీలన**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై ఆర్జాలబావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదాము లో ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పేపర్ ను పరిశీలించారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఇతర సంబంధించిన అధికారులతో కలిసి అర్జల భావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదామును పరిశీలించారు. కాగా ఎన్నికల సంఘం వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈనెల 28 న ఈ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, మార్చి 3 న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇందులో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపటెందుకుగాను ఆర్జాల బావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదామును ప్రతిపాదించేందుకు ఆమె పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా గోదాంలో ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు, అందుబాటులో ఉన్న స్థలం, తదితరాలన్నింటిని జిల్లా ఎస్పీ అధికారులతో భేరీజు వేసుకున్న అనంతరం ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి**


**ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ**

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి టీచర్స్, గ్రాడ్యుయేట్ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని సిఈఓ సూచించారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నియోజకవర్గ పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించి హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3 న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటినీ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను, నిబంధనల ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీఎస్టి, వీవిటి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి ఖమ్మం, వరంగల్, -నల్గొండ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.






**అన్ని ఏర్పాట్లు పూర్తి....** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికల విషయమై ఇది వరకే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను వివిధ నోడల్ కమిటీల ఏర్పాటు, బ్యాలట్ బాక్సులు, పిఓ, ఏపీవో, సిబ్బందికి శిక్షణ, ఓటర్ జాబితా తదితర అన్ని అంశాలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్ సుదర్శన్ రెడ్డికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సోమవారం నుండి స్వీకరించనున్న నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అన్ని నోడల్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తదితర అంశాలపై ఆమె సూచనలు ఇచ్చారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ మిత్, జిల్లా అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు కంటి అద్దాల పంపిణి





**భువనగిరి,ఫిబ్రవరి 1(ప్రజాజ్యోతి) :** భువనగిరి పట్టణం లో భువనగిరి రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్,అధ్యక్షులు హనీఫ్ మెమన్ సౌజన్యంతో, పట్టణం లోని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల కు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా, అధ్యక్షులు హనీఫ్ మెమన్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు సేవ చేయాలనే దృఢ సంకల్పం తో సుమంత్ కంటి ఆసుపత్రి డాక్టర్ కృష్ణ, సహకారం తో 300మంది విద్యార్థుల కు,ఉచిత కంటి వైద్య,పరీక్షలు నిర్వహించి వారి కంటి లోపాన్ని బట్టి కంటి అద్దాలను కూడ ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా పాటశాల ప్రధాన ఉపాధ్యాయులు, రవి కుమార్ మాట్లాడుతు పేదవిద్యార్థులకు ఇటువంటి క్యాంపులు పెట్టి ఉచితంగా సేవ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. రోటరీ క్లబ్ వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతూ గతం లో కూడ ఇదే ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు ఉచితంగా రోటరీ క్లబ్,వారి సహకారం తో సైకిల్ ల ను పంపిణి చేయడం జరిగిందని అన్నారు.యాదాద్రి జిల్లా వ్యాప్తంగా రోటరీ క్లబ్ వారు అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించి ఎంతో మంది నిరుపేదలను ఆర్థికంగా ఆదు కోవడం తో పాటు,ఇతర సేవ కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేసారు.ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి,జిల్లా ల కొండల్ రెడ్డి ఉపేందర్ రావు,కోశాధికారి గుమ్ముల మల్లేశం.బద్దం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యా యులు బాను,సాజిదా ,సుజాత,శ్రవణ్ కుమార్,సైదులు రెడ్డి,అఫ్షాన్ జబీన్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు షిఫ, నూరిన్,ఉపాధ్యాయులు కలిసి ఉచితంగా, కంటి శిబిరం నిర్వహించినందుకు రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

## క్రీడలు ఆత్మస్థైర్యాన్ని , మానసిక శారీరక వికాసాన్ని పెంపొందిస్తాయి




**- ఎం వి ఐ ఎల్ వీరాస్వామి**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 01,( ప్రజాజ్యోతి ):** క్రీడలు విద్యార్థుల్లో మానసిక, శారీరిక వికాసాన్ని ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. వీరస్వామి అన్నారు. శనివారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో మూడు రోజులపాటు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్, ఆన్లైన్ గేమ్ లకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొనడం చాలా మంచిది అన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ కలబడుతుందని, మెదడు చాలా చురుకుగా పని చేసి బుద్ధి బలాన్ని పెంచుతుంది అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కేకే జయరాజన్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువు తో పాటు సమానంగా క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తూ ప్రతి రోజూ ఆటలను ఆడించడమే కాకుండా ప్రతి సంవత్సరం మూడు రోజులు క్రీడలను స్పోర్ట్స్ మీట్ పేరుతో ఒక పండుగలా నిర్వహిస్తామని, దీని వలన పిల్లల్లో మానసిక వత్తిడి తగ్గి, మరింత చురుకుగా తయారవుతారన్నారు. దానితో పాటు ఆలోచన శక్తి పెరిగి, చదువులో కూడా బాగా రాణిస్తారన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై నరేష్,పాఠశాల డైరెక్టర్ జిన్సి జయరాజన్ , హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్ టి. ఎం., ఐఐటి ఇన్చార్జి వై.ప్రసాద్ , ప్రైమరీ ఇన్చార్జి రాధిక, పి.ఈ. టి. లు శివ శంకర్ ,నీలం రమేష్ టీచర్లు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్



**తుంగతుర్తి, ఫిబ్రవరి1(ప్రజా జ్యోతి) :** తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోలేపాక రామచంద్రు తండ్రి పోలేపాక బిక్షం దశదిన కర్మకు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలోమండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు అనురాధ కిషన్ రావు, రేతినేని శ్రీనివాస రావు, మాన్సింగ్, గ్రామ శాఖ అధ్యక్షులు గుండగానీ సుధాకర్,మహేందర్,తీగల వెంకన్న, తోట రమేష్,ఉప్పుల రాంబాబు యాదవ్, తప్పట్ల శంకర్, రఘుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం




**డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**వచ్చే నెల నుండి 32 మంది**

**నిరుపేదలకు నిత్యావసర సరుకులు**

**చండూరు ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)** చండూరులో రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 22 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పద్నాలుగవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేదలు చాలామంది మా ఫౌండేషన్ వద్దకు వచ్చి మాకు కూడా నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరుతున్నారని, వారి కోరిక మేరకు వచ్చేనెల నుండి పదిమంది నిరుపేదలను పెంచి మొత్తం 32 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందిస్తామని తెలిపారు. దీనికోసం చండూరు మున్సిపాలిటీలో ఉన్న 50 సంవత్సరాలు పైబడి, కుమారులు, కూతుళ్లు లేకుండా ఉన్నటువంటి నిరుపేదలు గాంధీజీ విద్యాసంస్థల వద్దకు వచ్చి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై కృష్ణమాచారి బదిలీ



**నకిరేకల్, ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి):** నకిరేకల్ ఏఎస్సైగా పనిచేసూఓ ఎస్సైగా పదోన్నతి పొంది జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్తున్న గడగోజు కృష్ణామాచారిని సీఐ రాజశేఖర్ శుక్రవారం అబి .నందించారు. వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఎస్సైలు లచ్చిరెండ్డి, సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతీ ఒక్కరూ కదలి రావాలి.



-ఎంఆర్పీయస్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి బంగారు రవి మాదిగ .

**ప్రజా జ్యోతి ఆర్సి బాన్సువాడ (ఫిబ్రవరి 01) : బీర్కూర్ :** హైదరాబాద్ లో ఈ నెల 7 వ తేదీన జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతీ మాదిగ జాతి బిడ్డలు కదిలిరావాలని ఎంఆర్పీయస్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి బంగారు రవి మాదిగ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీర్కూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని కిష్టాపూర్, చించోల్లి, అన్నారం గ్రామాలాలో ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకత, ముప్పై ఏండ్ల మంద కృష్ణ మాదిగ పోరాటం చివరి దశకు చేరిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఎస్సీ వర్గీకరణ సాధన చివరి దశకు చేరిందని, దానికోసం ఈ నెల 7 వ తేదీన ఎంఆర్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతీ మాదిగ బిడ్డలు విచ్చేయాలని అన్నారు. మంద కృష్ణ మాదిగ ముప్పై ఏండ్ల పోరాట ఫలితంగా వర్గీకరణ సాధ్యమైందని, వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు, సమాజంలోని అన్ని వర్గాలు, అన్ని కులాలు, అనుకూలంగా ఉన్నాయని, కేవలం మాలల్లోని కొంతమంది స్వార్థపరులు మాత్రమే వర్గీకరణను వ్యతిరేకంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి నియోజకవర్గం లోని ప్రతీ మండలం నుండి ప్రతీ గ్రామం నుండి ప్రతీ ఇంటి నుండి మాదిగ జాతి బిడ్డలు తరలిరావాలని, దీని కోసం మాదిగ మేధావులు, మాదిగ ఉద్యోగులు సహకరించాలని అయన కోరారు. కార్యక్రమంలో ఎంఆర్పీయస్ మండల అద్యక్షులు గంగాధర్ మాదిగ, వీరేశం మాదిగ, దత్తు మాదిగ, సాయిలు మాదిగ, గంగారం మాదిగ, పురుషోత్తం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,





**ప్రజా జ్యోతి ఆర్సి బాన్సువాడ (ఫిబ్రవరి 1):** బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,పోచారం శంభు రెడ్డి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం ( బాసర ) కి వెళ్ళుతున్న సరస్వతి స్వాముల మహా పాదయాత్రను పట్టణంలోని సరస్వతి ఆలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యాయస్థానాలు దేవాలయాలతో సమానం అన్నారు హైకోర్టు న్యాయమూర్తులు.



**ప్రజా జ్యోతి ఆర్ సి (ఫిబ్రవరి 01) బాన్సువాడ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టు, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ,నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన హైకోర్టు న్యాయమూర్తులు.శ్రీనివాస్ రావు, లక్ష్మీనారాయణ. అనంతరం వారు మాట్లాడుతూ.. న్యాయస్థానాలుదేవాలయాలతో సమానమని, ఇక్కడ బాధితులందరికీ న్యాయం జరుగుతుందన్నారు ,ఈ కోర్టు పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, బాన్సువాడ జడ్జి టీఎస్పీ భార్గవి, డీఎస్పీ సత్యనారాయణ, ఎల్లారెడ్డి. బిచ్కుంద. బోధన్. న్యాయవాదులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు







### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత పక్కాగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, ఫిబ్రవరి 01 :** శాసన మండలి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. శాసన మండలి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలతో కూడిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన చర్యల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీఈఓ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 33 మండలాలలోని 48 పోలింగ్ కేంద్రాల పరిధిలో 30593 మంది ఓటర్లు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 33 పోలింగ్ కేంద్రాల పరిధిలో 3529 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు సంబంధించి పాటించాల్సిన నిబంధనల గురించి ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, వాల్ రైటింగ్, జెండాలు, ప్రకటనలను తొలగించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఎక్కడ కూడా ఏ చిన్న అలసత్వానికి సైతం తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎం.సీ.ఎం.సీ కమిటీని ఏర్పాటు చేశామని, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రసారాలను నిశితంగా పరిశీలన జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలకు అనుగుణంగా జారీ చేస్తామన్నారు. ఈ.సీ మార్గదర్శకాల మేరకు నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను తప్పిదాలకు తావులేకుండా పక్కాగా రూపొందించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7వ తేదీలోపు పరిష్కరించాలని గడువు విధించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ బాక్సులను సరిచూసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎం.ఈ.ఎస్ ప్రొబెషనరీ అధికారుల బృందం క్షేత్రస్థాయి








### అదనపు కలెక్టర్ తో భేటీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, ఫిబ్రవరి 01 :** తమ శిక్షణలో భాగంగా క్షేత్ర స్థాయిలో వివిధ అంశాల అధ్యయనం కోసం నిజామాబాద్ కు కేటాయించబడిన మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం శనివారం జిల్లాకు చేరుకుంది. 30 మందితో కూడిన అధికారుల బృందం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ అంకిత్ తో ఆయన ఛాంబర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి అధ్యయనం సందర్భంగా వివిధ వర్గాల వారి కోసం అమలవుతున్న కార్యక్రమాల తీరును నిశితంగా పరిశీలించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పరిస్థితులను ఆకళింపు చేసుకునేందుకు ఈ అధ్యయనం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి క్లుప్తంగా వారికి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ లు, డివిజన్, జిల్లా స్థాయి కేంద్రాలుగా అధికార యంత్రాంగం పరిపాలన కొనసాగుతుందని వివరించారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున 70 నుండి 80 శాతం మంది ప్రజలు సాగు రంగంపైనే ఆధారపడి జీవనాలు సాగిస్తారని అన్నారు. శ్రీరాంసాగర్, అలీసాగర్ వంటి జలాశయాలతో పాటు జిల్లాలో పరీవాహక ప్రాంతం కలిగి ఉన్న జీవనది గోదావరిని ఆధారంగా చేసుకుని వివిధ రకాల పంటలు సాగు చేస్తారని, వరి, పసుపు, మొక్కజొన్న, ఎర్రజొన్న అధిక విస్తీర్ణంలో పండిస్తారని వివరించారు. ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు తదితర వారి పనితీరును క్షేత్రస్థాయి సందర్శనలో పరిశీలించాలని సూచించారు. కాగా, 30 మందితో కూడిన అధికారులను ఆరు బృందాలుగా విభజిస్తూ ఒక్కో బృందానికి ఒక గ్రామం చొప్పున క్షేత్రస్థాయి అధ్యయనం కోసం కేటాయించారు. మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, సుంకెట్, దొన్కల్, నందిపేట మండలంలోని సిద్దాపూర్, వన్నెల్(కె), వెల్మల్ గ్రామాలతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రొబెషనరీ అధికారులతో కూడిన బృందాలు ఈ నెల 08 వ తేదీ వరకు క్షేత్రస్థాయి అధ్యయనం చేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ భేటీలో డీఆర్డీఓ సాయాగౌడ్, విజయేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# జాప్యం చేయడానికే జనంతో దోబూచులాట..?

### ప్రభుత్వ హామీలు అమలులో జాప్యం – విపక్షాల విమర్శలు

**రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ఎన్నికల హామీల అమలును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆరు గ్యారెంటీల అమలుపై ఇంకా సందిగ్ధత నెలకొనగా, ఫ్రీ బస్సు ప్రయాణాన్ని మినహాయిస్తే, విద్యుత్ బిల్లుల మాఫీ, రూ.500కే గ్యాస్ సిలిండర్లు, రూ.2 లక్షల పంట రుణాల మాఫీ వంటి పథకాలు పూర్తి స్థాయిలో అమలుకావడం లేదని లబ్దిదారులే గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వం జనవరి 26న నుంచి అమలు చేయాలని ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో ఆలస్యం కొనసాగుతుండటం, కొద్ది గ్రామాలకు మాత్రమే వర్తింపజేయడం వివాదాస్పదంగా మారింది. ఇక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో, ఎన్నికల కోడ్ కారణంగా పథకాలు మరింత ఆలస్యం కావచ్చనే చర్చ జరుగుతోంది. ఇందిరమ్మ ఇండ్లే కీలకం ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్షల మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఎంపిక ప్రాతిపదికపై ఇంకా స్పష్టత రాలేదు. గుడిసెల్లో నివసించే కుటుంబాలు, పాత ఇళ్లపై తాత్కాలిక కప్పులు ఉన్నవారు, అనాథలు, కూలీలు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్‌లు, సఫాయి కర్మచారులు, వితంతువులు, ఒంటరి మహిళలు, భూమిలేని గిరిజన రైతులు మొదలైనవారికి తొలి దశలో ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే, పార్టీకి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలకు ఈ పథకంలో ప్రాధాన్యత దక్కకపోతే..? అనే అనుమానాలు కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. రైతు భరోసా %-% సాయం పక్కనే, కానీ.. రైతు భరోసా కింద పంట పెట్టుబడి సాయం పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, మొదట ఎకరాకు రూ.15,000





ఇవ్వాలని ప్రకటించిన సాయం ఇప్పుడు రూ.12,000కి పరిమితం అయింది. అంతేగాక, ఎన్ని సీజన్లకు ఈ సాయం అందిస్తారన్నది ఇంకా స్పష్టత రాలేదు. కొత్త రేషన్ కార్డులపై సందిగ్ధత కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 95% మంది ఉమ్మడి కుటుంబాలకు చెందినవారు. పాత కార్డుల్లో పేర్లు లేనివారు అధిక సంఖ్యలో ఉండటంతో, కొత్తగా జాబితా తయారు చేయడం ఎలా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత ప్రభుత్వం చేపట్టిన ఎస్‌కేఎస్ సర్వే ప్రకారం, ఇండ్ల సంఖ్య కంటే రేషన్ కార్డులే అధికంగా ఉన్నాయన్న నిర్ధారణ ప్రభుత్వం ముందు ఉంది. ఫలితంగా, నకిలీ కార్డుల తొలగింపు తర్వాతే కొత్త కార్డుల మంజూరుపై నిర్ణయం తీసుకుంటామనే సంకేతాలు ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్నాయి. ఎన్నికలపై ప్రభావం గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ప్రభుత్వం హామీల అమలును ఆలస్యం చేస్తోంద న్న విమర్శలు అధికమయ్యాయి. ఎన్నికల ముందు వాగ్దానాలపై ఆశలు పెట్టుకున్న ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు ఇప్పుడు ప్రభుత్వం కోసం తలనొప్పిగా మారాయా?" అనే ప్రశ్న రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ పరిస్థితి అధికార పక్షానికి అనుకూలంగా మారుతుందా? లేక ప్రతికూల ప్రభావం చూపుతుందా? వేచి చూడాలి..!

# జిల్లాకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్

### బడ్జెట్ సవరణ కోసం ఎమ్మెల్యేలు,బిజెపి జిల్లా నాయకత్వం ప్రయత్నించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



**రామారెడ్డి ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):** కేంద్ర బడ్జెట్లో కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ:50, 65,345 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లా అభివృద్ధి పట్ల బిజెపి పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తోందని అన్నారు.బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు. ఇద్దరు ముఖ్య మంత్రులను ఓడించి బిజెపి పార్టీకి ఒక ఎమ్మెల్యే ని గెలిపించి ఇచ్చిన కామారెడ్డి నీ మాత్రం విస్మరించారని ఇది కామారెడ్డి ప్రజలను అవమానించడమేనని అన్నారు. అలాగే మధ్యతరగతి జీవులకు ఉపశమనం కలిగించే ఇన్కమ్ టాక్స్ లిమిట్స్ ని 15 లక్షలకు పెంచాల్సి ఉండిందని కామారెడ్డి ప్రజలకు అత్యవసరమైన రెండు రైల్వే గేట్ల వద్ద నిర్మాణానికి నిధులు అత్యవసరమని గుర్తించాల్సి ఉండిందని అన్నారు. ఇప్పటికైనా కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## విద్యా భారతి పాఠశాలలో ఘనంగా కల్చరల్ ఈవెంట్





**జహీరాబాద్ ఫిబ్రవరి 01( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల శనివారం నాడు ఏర్పాటు చేసిన కల్చరల్ ఈవెంట్ కార్యక్రమం లభాగంగా అట్ట హసంగా కల్చరల్ ఈవెంట్ విద్యభారతి హై స్కూల్ చెన్నారెడ్డి నగర్ లో విద్యార్థుల చక్కటి డాన్సులతో సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బుర పరిచాయి. సైన్స్ ఎక్సిబిట్స్ 30 రకాలు ప్రదర్శించి విద్యార్థులు ప్రతిభను చాటారు. రోటరీ క్లబ్ ఆఫ్ జహీరాబాద్ అధ్యక్షులు లాల్ రెడ్డి, కార్యదర్శి రఘునందన్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ రోటరియన్స్ రాజయ్య, సి వెంకటేశం, ప్రభాకర్ రెడ్డి డాక్టర్ చంద్రశేఖర్, సంగ్రామం పాటిల్ విద్యార్థులకు బహుమతులు అండ్స్ చేశారు. 10వతరగతిలో 10/10 గ్రేడ్సాధించిన విద్యార్థులు సంజన, హాసిని లకు మెడల్ క్యాష్ ప్రైజ్ లను ప్రిన్సిపాల్ టి కృష్ణారెడ్డి, స్నేహాలత అందించి అభినందించారు. రాజేశ్వర చారి, శ్రీహరి, శీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రు తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ కోసం కృషి చేస్తా మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్.



**నారాయణఖేడ్:** పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవ చేస్తానని నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్ అన్నారు . పట్టణంలోని పరిధిలోని ఎనిమిదో వార్డులో మురికి కాలువల లో చెత్తాచెదరం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందని, స్థానికులు మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షె ట్కార్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన స్పందించి మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి ఆ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగింప చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ సే ట్కార్ ల సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఏమైనా ఇబ్బందులకు గురవుతూ తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీ, సమద్, తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ లో ఘనంగా మార్కండేయ జయంతి...



**నారాయణఖేడ్:** పట్టణం వెంకటాపూర్ క్రాస్ రోడ్ వద్ద మార్కండేయ భవన్ లో శనివారం మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం బాధ్యులు,కుల బాంధవులు ధ్వజారోహణం మరియు భక్త మార్కండేయుడు ధ్వజాన్ని ఎగురవేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మార్కండేయ తొట్టెల కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలు పాటలు పాడారు. కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ పాల్గొని మాట్లాడారు. భక్తి మార్గంతోనే మోక్షం పొందవచ్చని నిరూపించిన కారణజన్ముడు మార్కండేయుడన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం బాధ్యులు, కుల బాందవుల కుటుంబసభ్యులు,పట్టణ పెద్దలు యువజన సంఘం బాధ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద

## కార్యమ్రార్కండేయ స్వామి చిత్రం వేసిన రామకోటి రామరాజు

**చరిత్రలో నిలిచిన గొప్ప శివభక్తుడు మార్కండేయ స్వామి**

**ఓం నమఃశివాయ మంత్రంతో దీర్ఘాయుష పొందినాడు.**

**రాయపోల్ ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి :** మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకొని అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా మార్కండేయ స్వామి చిత్రాన్ని చిత్రించి శనివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కండేయుడు అల్పాయుష్ కలవాడు. అనుక్షణం ఓం నమఃశివాయ అనే పంచాక్షరీ మంత్రాన్ని పఠించడం వల్ల మార్కండేయుడు దీర్ఘాయుష పొందారన్నారు. ప్రతి ఒక్కరూ ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని పఠించాలని కోరారు.కమం నిర్వహించారు.

# ప్రభుత్వ బడిలో.. పంతుళ్ళ కొరత


**ఉపాధ్యాయులు లేక బావిభారత పౌరుల భవిష్యత్తు ప్రశ్నార్థకం?**

**విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసిన విద్యాశాఖ అధికారులు**

**ప్రధానోపాధ్యాయుడే,కర్త,కర్మ,క్రియ విధి నిర్వహణ**

**విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు న్యాయం జరిపించాలని తల్లిదండ్రులు..!**

**నర్సాపూర్,కౌడిపల్లి(ప్రజాజ్యోతి)**ప్రభుత్వ బడులను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ప్రభుత్వం పదే పదే ఘంటాపదంగా చెబుతున్న అది ఆచరణలో అమలు కు నోచుకోవడం లేదు.ప్రభుత్వ ప్రకటనల ఉత్సాహంతో ప్రభుత్వ బడుల్లో చేరుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు చదువు పట్ల నిరాశే మిగులుతుంది.ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తమన్న తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.కౌడిపల్లి మండలం వెంకటాపూర్ ఆర్ లో గల ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు లేకపోవడంతో భావి భారత పౌరుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ?మారింది.పాఠశాలలో మొత్తం 30 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు లేకపోవడంతో,ప్రధానోపాధ్యాయుడే కర్త,కర్మ,క్రియ అనే రీతిలో విద్యార్థినీ,విద్యార్థులకు రోజువారి హాజరు పట్టికను నమోదు చేస్తూ పాటలు బోధిస్తున్నాడు.దీంతో ప్రధానోపాధ్యాయుడిపై భారం పెరగడంతో తాము విద్యార్థులకు సరైన న్యాయం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశాడు.కౌడిపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్నదని,విద్యార్థులు తక్కువగా ఉండి,ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న ఇతర పాఠశాలల నుండి సిబ్బందిని ఇక్కడకు రప్పిస్తే విద్యార్థులకు సరైన న్యాయం జరుగుతుందని అందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



**ఎంఇఓ బాలరాజు వివరణ...** చరవాని ద్వారా ఎంఇఓ బాల రాజు ను సంప్రదించగా ఆయన మాట్లాడుతూ వీలైనంత తొం దరలో విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ఉపాధ్యాయు లను సోమవారం వరకు ఏర్పా టు చేస్తామని తెలియజేశారు.

# ఇండోస్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం

**జహీరాబాద్ ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా శనివారం నాడు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల్లో సృజనత్మాకత ను వెలికి తీసేందుకు, పాఠాలలోని అంశాలను ప్రయోగత్మక పద్ధతిలో రూపొందించేలా ఓ ప్రైవేట్ పాఠశాల ఎగ్జిబిషన్ ను నిర్వహించి అందరిని ఆకట్టుకుంది పట్టణంలోని సైన్స్ ఇండస్ యూనివర్సల్ పాఠశాల యాజమాన్యం వినూత్నంగా సైన్స్, మ్యాథ్స్, ఆర్ట్స్ లలో వివిధ అంశాలకు సంబంధించి ఎగ్జిబిషన్ నిర్వహించారు. మాములుగా సైన్స్ ఫెయిర్ సైన్స్ కు సంబంధించిన అంశాలే నిర్వహిస్తారు అయితే ఇక్కడ ఒక ప్రత్యేకత సైన్స్ లో ఆసక్తి లేని వారి కోసం మ్యాథ్స్, ఆర్ట్స్ లలో సైతం వివిధ అంశాలను విద్యార్థులు రూపొందించారు. మొదటి తరగతి నుండి హై స్కూల్ విద్యార్థుల వరకు వివిధ అంశాలతో నమూనాలను రూపొందించారు.ఇక ఇక్కడ ప్రదర్శించిన నమూనాలలో రైలు ఇంజిన్ పనితీరు, తక్కువ ఖర్చుతో నీటి శుద్ధి, పర్యావరణ పరిరక్షణ, మైక్రో స్కోప్ పని తీరు ఉన్నాయి. ఇక పవన విద్యుత్ ఉత్పత్తి నమూనాను భార్గవ్ రెడ్డి రూపొందించగా, భూమి పరిభ్రమణ గురించి 6వ తరగతి కి చెందిన మొహమ్మద్ షోయబ్ బృందం రూపొందించి సందర్శకులకు చక్కగా వివరించడం విశేషం. శరీరంలో రక్త



ప్రసరణ, ఊపిరితిత్తుల పని తీరు, విద్యుత్ శక్తిని యంత్రిక శక్తి గా మార్చే తీరు లాంటివి సైతం ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించగా చూసిన విద్యార్థుల తల్లి తండ్రులను ఆకట్టుకున్నాయి. ఇక వ్యవసాయం, అడవి, ఆక్వారియం, గ్రీన్ హౌస్ లాంటివి గురించి వివరించేలా 6వ తరగతి విద్యార్థిని సాయి తనూష నమూనా ను రూపొందించి వివరించింది. ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, వాహనాలు నడిపే వారు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి 5వ తరగతివిద్యార్థుల బృందం రూపొందించిన నమూనా సైతం అందరిని ఆక్కట్టు కునెలా ఉంది. ఇక ప్రత్యేకంగా ఆర్ట్స్ గేలరీ చూసే వారందరిని ఆలోచించే లా చేసింది. పిల్లలురూపొందించిన పెయింట్స్ బాగున్నాయని చెప్పవచ్చు. ఇక ఒకటవ తరగతి విద్యార్థులు సైతం కరెన్సీ నోట్లు, నాణాలు, ధాన్యం మొక్కలు, మొక్కలలో రకాలు, వివిధ జంతువుల జీవన విధానం లాంటివి రూపొందించి చూడటానికి వచ్చిన వారిని మెచ్చుకునేలా చేసింది. ఇలా ఈ రోజు పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహణ తో సందడి నెలకొంది.ఇక ఇస్రో సంస్థ మంగళ్ యాన్-2 ను చంద్ర గ్రహం లోకి పంపగా, మంగళ్ యాన్ -3 పేరుతో రూపొందించిన నమూనాను పాఠశాల ఎంట్రన్స్ లో ఉంచగా ఈ ఎగ్జిబిషన్ చూడటానికి వచ్చిన వారు ప్రతి ఒక్కరు పరిశీలించడం గమనార్హం. పిల్లల్లో సృజనత్మకత ను వెలికి తీసేందుకు, క్లాసుల్లో చెపుతున్న పాఠాలను ప్రాక్టికల్ గాచూపించేందుకువిద్యార్థులల్లో ఆలోచనా శక్తిని ప్రేరేపించేందుకు రెండో సారి ఈ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ చంద్రికా రెడ్డి. తో పాటు ప్రిన్సిపాల్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామికి మొండి చెయ్యి

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి):**ఉపాధి హామీకి మొండి చెయ్యి కేంద్ర బడ్జెట్ లో జాతీయ గ్రామిణ ఉపాధి హామి పథకానికి మళ్ళీ మొండి చెయ్యి చూపి కూలీలను దగా చెసిందని .దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామి పథకాన్ని ఎత్తివేసె కుట్రలో భాగమే ఒక్క రూపాయి పెంచలేదన్నారు.2024-25 బడ్జెట్ లో ఉపాధి హామీ కి గత బడ్జెట్ లో కేటాయించిన 86,000 వేల కోట్ల మాత్రమే కేటాయించారన్నారు.. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ లో గత సంవత్సరంలో చెల్లింపు లకు పొగా మిగిలేది చాల తక్కువ గానె వుంటదన్నారు. దేశ వ్యాప్తంగా 740



జిల్లాలో,7,186,,927 గ్రామాలలో 14.55 కోట్ల ఉపాధి హామి జాబ్ కార్డు కలిగిన కుటుంబాల కు ఇ బడ్జెట్ వల్ల పనుల కల్పించలేక అర్ధాకాలికి గురి కాకతప్పదన్నారు .ప్రతి కుటుంబానికి సంవత్సరం లో 100 రోజుల పనిదినాలకు కేవలం 41 రోజులు మాత్రమే కల్పించి ఉపాధి హామి చట్టాన్ని కేంద్రం ఉల్లంఘిస్తు ఎత్తివెతకు కుట్ర చేసుందన్నారు. బడ్జెట్ ను సవరించి 3లక్షల కొట్లు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి పది వేల కోట్లు కేటాయించాలన్నారు. ప్రస్తుతం కూలీలకు అమలవుతున్న రెండు లక్షల ప్రమాద భీమాను పది లక్షలకు పెంచాలని రైతు భీమా లాగా కూలీ భీమా పథకం అమలు చేయాలనిడిమాండ్ చేశారు.

## మాల బంటి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

**దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ గెడ్డం**

**రాయపోల్ ఫిబ్రవరి 1 ప్రజాజ్యోతి :** మాల బంటి హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్, హైకోర్టు అడ్వకేట్, ఝాన్సీ గెడ్డం డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీలపై తీవ్రమైన దాడులు జరిగినప్పుడు చట్టప్రకారం ప్రభుత్వ అధికారులైన జిల్లా ఎస్పీ, కలెక్టర్ తక్షణమే స్పందించి బాధితుల కుటుంబాన్ని సందర్శించాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని ఆమె గుర్తుచేశారు. అధికారులకు దళితులపై ప్రేమ లేకపోయినా చట్టాన్ని మాత్రం తప్పకుండా గౌరవించి తీరాల్సిందేనని ఆమె హితవుపలికారు. చట్టానికి అతీతం ఎవరూ కాదని, మాల బంటి హత్య కేసులో చట్టప్రకారం నడుచుకోవాల్సిందిగా కోరుతున్నామని ఈ సందర్భంగా వివరించారు. అంతేకాకుండా హత్య కేసుపై నిజాయితీగల ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను నియమించి తగిన సమయంలోపు చార్జ్‌షీట్ దాఖలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కుల హత్యల్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటివరకు జరిగిన కుల హత్యల అన్నిటి మీద ఒక ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి తక్షణమే నిందితులకు శిక్ష పడేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనని సూచించారు. దీంతో పాటు బాధితులకు నష్టపరిహారంతో పాటు పునరావాస సౌకర్యాలు అందేటట్టు చూడాలని అన్నారు. మృతుడి తండ్రి, సోదరి, భార్య భార్గవిని దృష్టిలో పెట్టుకుని నష్టపరిహారంతో పాటు పునరావాసాన్ని కల్పించాలని కోరారు. కుల హత్యలకు సంబంధించిన ప్రత్యేక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తీసుకువచ్చి, ఇలాంటి సంఘటనలను ఆపగలిగే సామర్థ్యం రాష్ట్ర




ప్రభుత్వానికి యంత్రాంగానికి ఉన్నా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం నెరమేనని పేర్కొన్నారు. ప్రధానంగా చట్టపరమైన చర్యల్ని తీసుకోవడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన జిల్లా ఉన్నత స్థాయి అధికారులపై చట్టరీత్యా సెక్షన్ 4 కింద చర్యలు తీసుకోవాలని ఝాన్సీ గెడ్డం ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.బాధిత కుటుంబాన్ని చంపుతామని బెదిరించడం దారుణంబాధిత కుటుంబాన్ని చంపుతామని బెదిరించడం దారుణమని ఝాన్సీ గెడ్డం అన్నారు. 'మీ కొడుకు హత్య కేసును వాపసు తీసుకో వాలని. ఇందుకోసం రెండు కోట్లు ఇస్థాం ' అని నిందితుల తర పున వారు బెదిరించారని, ఒప్పుకోకపోతే నిన్నూ, నీ కోడలిని చంపేస్తానంటూ హెచ్చరించి వెళ్లారని బంటి తండ్రి భయ పడుతున్నారని ఝాన్సీ వెల్లడించారు. ఇప్పటికీ బాధిత కుటుంబానికి ప్రాణహాని వున్నందున తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని ఝాన్సీ గుర్తు చేశారు. అధికారుల మెతక వైఖరితో బాధిత కుటుంబ సభ్యులకు ఏదైనా హాని జరిగితే వారిదే బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.

## లక్ష డబ్బులు వెయ్యి గొంతులు ఈనెల 7న ఛలో హైదరాబాద్

**ఎం. ఎస్. పి గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జంకి .రాజు మాదిగ**

**చిన్నకోడూర్, ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి):**ఈనెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వేల గొంతుల్లో భాగంగా పద్మశ్రీ గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు .ఈ సందర్భంగా ఎంఎస్పి బెజ్జంకి. రాజు



మాదిగ మాట్లాడుతూ ఈనెల 7న పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ.చేపట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల .సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సిద్దిపేట జిల్లా లోని కార్యవర్గంమాదిగ ఉపకులాల. ప్రజాస్వామిక వాదులు మనిషికో డప్పు ఊరికో బస్సు సద్దిగట్టుకొని భారీ పెద్ద ఎత్తున తరలివచ్చి.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అన్నారు.

## అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి ),01 ఫిబ్రవరి-2025 :** మెదక్ జిల్లా సుపరిపాలన అందించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులతో ఈ ఆఫీస్ విధానం, అధికారుల సమయపాలన, , ప్రత్యేక అధికారులు మండలాలలో క్షేత్ర స్థాయి పర్యటనలు సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా ఫైల్స్ ప్రతిదీ ఈ ఆఫీస్ విధానంలోనే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని చెప్పారు, ఈ ఆఫీస్ విధానాన్ని పగడ్బందీగా అమలు జరగాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం అనేది ఒక సమర్థవంతమైన పాలనకు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ ఆఫీసులో ఫైల్స్ పంపినప్పుడు అధికారుల దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉన్నాయో అనేది స్పష్టంగా తెలుస్తుందని అందువల్ల కలెక్టర్ తో సహా ప్రతి ఆఫీసర్ పై జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారు. అధికారులు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు. సామాజిక కార్యక్రమాల్లో , సామాజిక రుగ్మతలు నియంత్రించడంలో అదికారులు పాల్గొనలన్నరు. అధికారుల ందరూ తుచ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించలాన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షున్ని కలిసిన పవన్ కుమార్

**నంగునూరు( ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివను సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ. అసెంబ్లీ ప్రెసిడెంట్ వాహబ్, సాదుల.సాయిప్రతాప్, బబ్బు, అజ్మత్ , రషీద్, సందీప్ యాదవ్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**చొప్పదండి,ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలోని కాట్నపల్లి , రుక్మాపూర్, చాకుంట గ్రామాల్లో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలసి పరామర్శించారు. కాట్నపల్లిలో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విద్యార్థి పంబాల రాకేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి...



### ఈనెల 4వ తేదీన ఇండోర్ లో జరిగే పోటీల్లో పాల్గొననున్న విద్యార్థి

### అభినందించిన డీఈవో మాధవి, ఎంఈఓ రాజయ్య


**సుల్తానాబాద్,ఫిబ్రవరి 01 (ప్రజా జ్యోతి ) :** జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన ఐపీఎస్ పాఠశాల విద్యార్థి. ఈనెల 4 తేదీ నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో నిర్వహించే జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల కు చెందిన విద్యార్థి ఏం సంప్రీత్ ను డీఈవో మాధవి అభినందించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ మాధవి జాతీయ క్రీడాకారున్ని అభినందిస్తూ పెద్దపల్లి జిల్లా నుంచి జాతీయస్థాయిలో పాల్గొనడానికి వెళు న్న క్రీడాకారుడు మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎంఈఓ రాజయ్య, పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్ విద్యార్థి ఏం సంప్రీత్ ను కోచ్ సత్యనారాయణ ను అభినందించారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 1(ప్రజా జ్యోతి)** పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్ లో భక్త మార్కండేయ చిత్రపటానికి పద్మశాలీలు పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ లు మాట్లాడుతూ మృకండు మహర్షి సంతానం అయిన మార్కండేయుడు బాల్యంలోనే శివారాధనతో యముడిని జయించి, ఆ పరమశివుడి ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గునుడు అన్నారు. పద్మశాలీల ఆరాధ్యుడైన మార్కండేయుడి స్ఫూర్తితో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే జీవితానికి పరమార్థం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మెరుగు యాదగిరి, పద్మశాలీ సంఘం నాయకులు ఎల్లె పెద్ద వెంకటయ్య గుండ మురళి, సామల హరికృష్ణ, గాదాసు రవి, సామల రాజేంద్రప్రసాద్, కామని వెంకటరమణ, చందు, పెగడ పరశురాములు, వెంకటేష్, రమేష్ , భిక్షపతి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవమూర్తులకు కళ్యాణ మహోత్సవం



**చొప్పదండి, ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి):** చొప్పదండి భక్త మార్కండేయ దేవాలయంలో శనివారం దేవత ఉత్సవమూర్తులకు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండే రాజయ్య, మాజీ ఎంపిటిసి ఎలిగేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఖని లో న్యాయవాదులు ర్యాలీ

**గోదావరిఖని , ఫిబ్రవరి 1(ప్రజాజ్యోతి) :** హైదరాబాదులో ఈనెల 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ఎం ఎల్ ఎఫ్ లాయర్ బార్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు శనివారం గోదావరిఖనిలో ర్యాలీ చేపట్టింది. అసోసియేషన్ అధ్యక్షులు జూపాక వెంకటి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ కోర్టు నుంచి ప్రధాన చౌరస్తా మీదుగా స్థానిక ప్రెస్ క్లబ్ వరకు సాగింది. అనంతరం బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు అందాలని మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నారని, ఉద్యమానికి దేశంలో అన్ని రాజకీయ



పార్టీలు, విప్లవ పార్టీలు, కవులు కళాకారులు, మేధావుల్ని కార్మిక సంఘాలు, సబ్బండ కులాలు మద్దతు తెలిపాయన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఏడుగురితో కూడిన సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వర్గీకరించి అధికారం రాష్ట్రాలకు ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కనుమనంగా నష్ట ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆసంపల్లి రవి, ఇరుగురాళ్ల సంతోష్, బల్మూరి అమరేందర్రావు, పులిపాక రాజ్ కుమార్, సంజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ కన్వీనర్ కన్నూరి ధర్మేందర్ మాదిగ, పల్లె బాబు మాదిగ, కాసిపాక రాజయ్య, మడిపల్లి దశరథం, జీవన్, వడ్లూరి శ్రీనివాస్, కోటిపల్లి దుర్గాప్రసాద్, దాసరి ఎల్లయ్య, పల్లె రాజయ్య, శైలజ పాల్గొన్నారు.

# ఖని లో ఈ నెల 4న బుద్ధుడి నుంచి గద్దర్ వరకు పుస్తకావిష్కరణ

### హాజరు కానున్న రామగుండం ఎమ్మెల్యే

### అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల, సీనియర్ జర్నలిస్టు మాదాసు

**గోదావరిఖని , ఫిబ్రవరి 1(ప్రజాజ్యోతి):** గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఈనెల 4న ప్రముఖ కథా రచయిత కాలువ మల్లయ్య రచించిన అస్పృశ్య యోధుడు, బుద్ధుడి నుంచి గద్దర్ వరకు అనే పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ, సీనియర్ జర్నలిస్టు మాదాసు రామమూర్తి తెలిపారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వి




వి, అరసం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. విశిష్ట అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, ప్రముఖ కథా రచయిత కాలువ మల్లయ, ట్రేడ్ యూనియన్ నాయకులు బొజ్జ బిక్షమయ్య, గౌరవ అతిథులుగా కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ తో పాటు ఇతర కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నట్లు చెప్పారు. అరసం రాష్ట్ర అధ్యక్షులు పల్లె వీరస్వామి, సీనియర్ జర్నలిస్టు మాదాసు రామ్మూర్తి పుస్తకాలను పరిచయం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఈ ప్రాంతంలోని కవులు కళాకారులు, రాజకీయాలకని రాజకీయా లకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు కార్మిక సంఘాల నాయకులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యల హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. విలేకరుల ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వై యాకయ్య సాగర్ పాల్గొన్నారు.

# ముగిసిన తెలంగాణ రాష్ట్ర పోలీసు క్రీడా పోటీలు










### కార్యక్రమానికి హాజరైన డిజిపి డాక్టర్ జితేందర్

### కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ ను ప్రారంభించిన డిజిపి

**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 01,ప్రజాజ్యోతి, :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు కరీంనగర్ పోలీసు కమిషనర్ పరేడ్ గ్రౌండ్ లో శనివారం ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ హాజరయ్యారు. ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన డీజీపీకి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సాయుధ బాలగాలు గౌరవ వందనం సమర్పించారు. ఇటీవలే ఆధునికరించిన పరేడ్ గ్రౌండ్ ను డీజీపీ ప్రారంభించారు. అనంతరం క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ మాట్లాడుతు ఇటీవల పోలీసు పరంగా జాతీయస్థాయిలో జరిపిన ఒక సర్వే ప్రకారం జాతియ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు ముందంజలో ఉన్నారు. అంతేకాకుండా ఇటీవలే జరిగిన ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ పోటీలందు తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారన్నారు. రానున్న రోజుల్లో కూడా జాతీయస్థాయిలో జరిగే క్రీడల్లో తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అందుకుగాను జాతీయస్థాయిలో క్రీడల్లో పోటీపడి, తెలంగాణ రాష్ట్ర పోలీసులు పదమస్థానం సాధించేలా కృషి చేయాలన్నారు. ఇకమీదట ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహిం చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ రాష్ట్ర పోలీసు క్రీ డా పోటీల్లో విజేతలుగా. ఓవరాల్ ఛా ంపియన్షిప్ విన్నర్ హైదరాబాద్ కమిషనరేట్. ఓరల్ ఛాంపియన్షిప్ రన్నర్ టీజీఎస్పీ రేంజ్-నిలిచింద న్నారు, అధికారుల మద్దతు కిందిస్థాయి అధికారుల కృషి ఫలితంగానే ఈ క్రీడా పోటీలు నిర్వహించుటకు సాధ్యమైం దన్నారు. అధికారులంతా ప్రత్యేకంగా అభినందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, అధికారులు తెలిపిన అభినందనలన్నీ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అధికారులు సిబ్బందికి అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో ఐ జి పి రమేష్ రెడ్డి ఐపీఎస్, ఐజిపి మల్టీ జోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ , కోఆర్డినేషన్ డీఐజీ గజరావు భూపాల్ ఐపీఎస్ , కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఐపీఎస్ , కరీంనగర్ రూరల్ ఏసిపి ఏఎస్పి శుభం ప్రకాష్ ఐపీఎస్ , ప్రొబెషనరీ ఐపీఎస్ వసుంధర, కరీంనగర్ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఇతర అధికారులు సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆశాజనకంగా కేంద్ర బడ్జెట్

### వెన్నం మల్లేశం,సీఏ బ్రాంచ్ వైస్ చైర్మన్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 01,ప్రజాజ్యోతి,:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ప్రత్యక్ష పన్నుల బడ్జెట్ కొంత ఆశాజనకంగా ఉందని కరీంనగర్ చార్టెడ్ అకౌంట్స్ బ్రాంచ్ వైస్ చైర్మన్ వెన్నం మల్లేశం అన్నారు, శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెన్నం మల్లేశం మాట్లాడుతూ సగటు వేతన జీవులకు బడ్జెట్ చాలావరకు ఊరట కలిగించే విషయమని ఎందుకంటే నెలవారి జీతం లక్షలోపు ఉండే వారి సంఖ్య ఎక్కువ కాబట్టి రూపాయలు 12 లక్షల లోపు నెలవారి జీతం ఉన్న వారికి రూపాయలు 12 లక్షల లోపు ఆదాయ వనరులు ఉన్న వారికి ఇది ఊరట కలిగించే విషయమని తెలిపారు, ఒక వ్యక్తి యొక్క సగటు టాక్సీ కనుక 12 లక్షలు దాటితే రెండు రకాల స్లాబులు అంటే 0 నుంచి 4 లక్షల వరకు 0% 4 లక్షల నుంచి 8 లక్షల వరకు 5% 8 లక్షల నుంచి 12 లక్షల వరకు 10% అంటే మొత్తం కలిపి 60 వేల రూపాయలు పైనా అదనంగా కట్టవలసి వస్తుంది అదే వేతన జీవులకు అయితే రూపాయలు 75000 స్టాండర్డ్ డిడక్షన్ కలిపి దీనికి పన్ను మదింపు చేయవలసి ఉంటుందన్నారు, మరో విషయం ఏమిటంటే ట్యాక్స్ లేకుండా ప్రతి ఒక్కరు రూపాయలు నాలుగు లక్షల వరకు వారి యొక్క ఇన్కమ్ టాక్స్ టన్ను ఫైల్ చేసుకోవచ్చు ఇది కొత్త పద్ధతి తీసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందన్నారు, ఎవరైతే గత నాలుగు సంవత్సరాలుగా రిటన్ ఫైల్ చేయడం మర్చిపోయిన లేదా ఇతరత్రా కారణాల వల్ల రిటన్ ఫైల్ చేయలేకపోయిన వాళ్ళు ఇప్పుడు గత నాలుగు సంవత్సరాల కలిపి అప్డేట్ రిటన్ ఫైల్ చేసుకోవడం కూడా కొంత ఉపయోగంగా ఉంటుందన్నారు, అలాగే సిజిటిఎంఎస్ఈ పరిధిని 10 కోట్ల నుంచి 20 కోట్లకు పెంచడం, సినియర్ సిటిజన్స్ కి వడ్డీ పై వచ్చే ఇన్కమ్ ని 50 వేల నుంచి ఒక లక్ష వరకు పెంచడం వంటివి ఈ బడ్జెట్లో కొంతవరకు ఆశాజనకంగానే ఉన్నాయన్నారు,

## యూనియన్ సభ్యుడు కి ఆర్థిక సాయం



**మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 1, ప్రజాజ్యోతి:**పట్టణం లోని డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ సభ్యుడు శ్రీరామ్ సాగర్ అనారోగ్యంతో ఇటివల చనిపోవడంతో సంఘం సభ్యుడైనందువలన సంఘం తరపున ఆయన భార్యకు పదిహేను వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఏశమేని గణేష్, ఉపాధ్యక్షులు జనగాం రమేష్, బిజనపెల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి చౌదరి శివ, కోశాధికారి మాతంగి శ్రావణ్, సహాయ కార్యదర్శి కాత వినయ్, డప్పు శ్రీను, రైటర్ అంకమల్ల మహేష్, మొండెద్దుల అనిల్, మారంపల్లి రాజశేఖర్, ఎరుబోతుల రాజు, కాతా వినయ్, భజరంగ్ తాడస్, నక్క అజయ్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు.

**రాయికల్, ఫెబ్రవరి 1, ప్రజాజ్యోతి:** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో "శ్రీ భక్త మార్కండేయ" జయంతి మహోత్సవము స్థానిక పద్మశాలి సేవా సంఘం భవనంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గము మరియు సభ్యులందరూ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించి తదుపరి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. సంఘ సభ్యులు మాట్లాడుతూ..మార్కండేయుడు మృకండు మహర్షి యొక్క సంతానం. బాలుని గానే యమున్ని జయించి, శివుని ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గుణుడు%16 సంవత్సరాలు నిండిన రోజు యముడు తనకింకర్లని మార్కండేయుడి ప్రాణాలు తీసుకొని రమ్మని పంపుతాడు. యమకింకరులు మార్కండేయుడి తేజస్సు చూసి మార్కండేయుడి ప్రాణాలు తేవడం తమవల్ల కాదు అని యముడికి చెబుతారు. వెంటనే యముడు తన దున్నపోతుమీద మార్కండేయుడి ప్రాణాలు తీయడానికి బయలుదేరతాడు. యముడు వచ్చేటప్పటికి మార్కండేయుడు అకుంఠిత భక్తితో శివారాధన చేస్తున్నాడు. యముడు తన యమపాశాన్ని విసిరేటప్పటికి మార్కండేయుడు శివలింగాన్ని కౌగలించుకొని శివామహాదేవా కాపాడు అని మార్కండేయుడు



అన్నవెంటనే శివలింగం నుంచి మహాదేవుడు ఉద్భవించి కాలరూపుడై యముడిపైకి వస్తాడు. దీన్ని చూసి యముడు భయపడిపోయి మహాదేవా క్షమించు కరుణించమంటాడు అని చెప్పారు..సంఘ సభ్యులు.. భక్త మార్కండేయ గురించి మరోసారి వారి గొప్పతనాన్ని గుర్తు చేస్తూ జయంతి వేడుకలు జరుపుకున్నారు .. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు సిరిపురం శ్రీహరి, ఉపాధ్యక్షులు పోతు సత్యనారా యణ, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, సంయుక్త కార్యదర్శి అనుమల్ల మల్లేశం, మాజీ ఎంపిటిసి బాలె చంద్రశేఖర్, మోర గణేశం, శివకుమార్, బొమ్మకంటి ధర్మపురి, నరేష్, రఘు, వేముల సతీష్ ,పోతు శ్రీనివాస్,సిరిపురపు ఆనందం, మిట్టపల్లి రవి కిరణ్, అనుమల్ల రవి, మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో జరిగిన జేబియం క్యాంపస్ డ్రైవ్కు 61 మంది విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రముఖ అంతర్జాతీయ ఆటో రంగ సంస్థ జేబియం గ్రూప్ సంస్థకు తమ కళాశాలకు చెందిన 61 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఆటో రంగంలో పెరుగుతున్న ఆదరణ దృష్ట ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని కృష్ణ అభిప్రాయ పడ్డారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ఎంపికలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని వారు సూచించారు. 37 దేశాలలో విస్తరించి ఉన్న జేబియం సంస్థ తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. వివిధ దశలలో నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వార్షిక ఆధాయంగా 2 లక్షల పై చిలుకు అందుతుందని వారు తెలిపారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్ ఉద్యోగానికి గాను నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ఈ.ఈ. ఈ. ఈ.సి.ఈ. విద్యార్థులకు అవకాశం కల్పించామని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఆటో రంగం, బస్సులు మరియు ఎలక్ట్రిక్ వెహికిల్స్ తయారిలో అంతర్జాతీయంగా విస్తరించిన జేబియం సంస్థ తమ విద్యార్థులను ఎంపిక చేడడం సదవకాశం అని వారు తెలిపారు. భవిష్యత్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ నని, రవాణా రంగంలో మరిన్ని ఆవిష్కరణలు రానున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జేబియం సంస్థ హెచ్. ఆర్. హెడ్ బి. ప్రేమా నాధ్, అసిస్టెంట్ మేనేజర్ పురుషోత్తం తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా౹౹ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా౹౹ జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అదృష్టం వరిస్తే లక్ష రూపాయలకే కోటి రూపాయల ఇల్లు మీ సొంతం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఓ సామాన్యుడు కోటి రూపాయల ఇల్లు కొనుగోలు చేయడం అనేది దాదాపు అసాధ్యం. అటువంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్నారు ఖమ్మం లో ఉన్న శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ .కేవలం లక్ష కే ఆ అదృష్టం వరించనుంది. లాటరీ పద్ధతిలో లక్ష కట్టిన వారికి కోటి రూపాయల ఇల్లు సొంతం కాబోతుంది. ఇంతటి సువర్ణ అవకాశాన్ని అందించబోతోంది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్. లక్ష కట్టు - కోటి రూపాయల ఇల్లు పట్టుప్రస్తుతం ఖమ్మంలో వినిపిస్తున్న హాట్ టాపిక్ ఇదే రియల్ ఎస్టేట్ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్. డాక్టర్ కుంచపు రాంబాబు ఆలోచనలో నుంచి జాలువారిన ఈ నినాదంతో ఎంతోమంది సామాన్యులకు కోటీ రూపాయల (G+1) జి ప్లస్ వన్ ఇల్లు సొంతం కానుంది. అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను ప్రతి సామాన్యుడు తన కలల భవనము ను సొంతం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశాడు. దానికి కేవలం లక్ష రూపాయలతో కూపన్ కొనడం మాత్రమే. ఇంటి నిర్మాణం జరిగిన ప్రాంతంలో ఉన్న రేటును బట్టి కోటి రూపాయల ఇంటికి లక్ష రూపాయలతో కూపన్ కొని 100 కూపన్ లు కాగానే లైవ్ లో ప్రజలు, ప్రముఖుల సమక్షంలో లాటరీ పద్ధతుల్లో గెలిచిన వారికి సన్మానం చేసి మరీ ఆ కలల ఇంటిని బహూకరిస్తామని తెలిపారు. వినియోగదారుల విజ్ఞప్తుల మేరకు 70 లక్షల పైన కూడా ఇల్లు నిర్మించి, ఇదే పద్ధతిలో బహుకరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఖమ్మం నగరానికి అతి చేరువలో ఉన్న రఘునాధపాలెం మండలం పోలీస్ స్టేషన్ ఎదురుగా సకల సౌకర్యాలతో ఈ వెంచర్ ఉంటుందని, ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఈ వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఈ స్కీమ్ లో రాయితీ కూడా ఉంటుందని తెలిపారు. నేటి మీ తెలివైన నిర్ణయమే రేపటి మీ పిల్లల బంగారు భవిష్యత్తు అని అన్నారు.

## దాసరి ఫణి కుమార్ రెడ్డి కుటుంబానికి అండగా యుటిఎఫ్ ఎమ్మెల్యేలు మట్టా,జారే.



**సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి. :** ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దాసరి ఫణి కుమార్ రెడ్డికి టీఎస్ యుటిఎఫ్ లో ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ సభ్యత్వం ఉండటంతో, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి దయానంద్, అశ్వరావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ వారి చేతుల మీదుగా వారి సతీమణి సరితకు రూ 6 లక్ష రూపాయల చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ యజమాని కోల్పోయిన తర్వాత ఇలాంటి సభ్యత్వాలు ఉండటం వల్ల కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉంటాయని అభినందించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ ఇప్పటి వరకు మరణించిన వారికి 1.98 కోట్ల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ జిల్లాల అధ్యక్షులు రమేష్, పారుపల్లి నాగేశ్వరరావు, ఉమామహేశ్వర్ రెడ్డి, మురళీమోహన్, రమేష్, రాజేశ్వరరావు, సత్తుపల్లి యుటిఎఫ్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి విష్ణుమూర్తి, సీనియర్ విలేకరి శివమూర్తి లకు మాతృ వియోగం



**కొత్తగూడెం ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి )** ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి, సీనియర్ విలేకరి సబ్బతి శివమూర్తిల తల్లి సబ్బతి మంగాయమ్మ అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులోని స్వగృహంలో ఆమె పార్థివదేహానికి డీజేయూ జిల్లా కన్వీనర్ సీమకుర్తి రామకృష్ణ, కో కన్వీనర్ లు చెంగపొంగు సైదులు, అప్జల్ పఠాన్, అభ్యుదయ కళాసేవాసమితి అధ్యక్షులు మద్దెల శివకుమార్, రిపోర్టర్ మురళి కృష్ణ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

## 88 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లెందు ఏరియా



**ఇల్లెందు, ఫిబ్రవరి 1, ప్రజాజ్యోతి:** సింగరేణి ఇల్లెందు ఏరియాకు జనవరి నెలలో 4.30 లక్షల టన్నులకు గాను 3.79 లక్షల టన్నుల బొగ్గుతో 88 శాతం ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. శనివారం ఓ ప్రకటనలో ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. జనవరి నెలలో 1.61 లక్షల టన్నుల బొగ్గు రైల్వే, 0.84 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్సిహెచ్పి ద్వారా 1.19 లక్షల టన్నులతో 3.64 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం చేసినట్లు పేర్కొన్నారు. ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 30.73 లక్షల టన్నులకు గాను 36.81 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 120 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానంలో ఉందన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు జియం అభినందనలు తెలిపారు.

## పార్లమెంట్లో బడ్జెట్ పై భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కామెంట్స్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** పార్లమెంటు సాక్షిగా తెలుగు వారికి గర్వకారణమైన కవి గురుజాడ అప్పారావు పంతులను ఉటంకిస్తూ బడ్జెట్ను ప్రవేశ పెట్టటం తెలుగువారిగా గర్విద్దాం దేశవ్యాప్తంగా అన్ని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేసి కేన్సర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం అందించడం శుభ పరిణామం గ్రామీణ ప్రాంతాల్లో అన్ని ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ (భారత్ నెట్) పేరుతో ఉచితంగా నెట్ కనెక్షన్ విద్యార్థులకు అందించటం శుభపరిణామం రైతు సోదరుల కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రధానమంత్రి దన్ ధాన్య కృషి యోజన పథకం పేరుతో తక్కువ ఉత్పాదకత మద్యస్థ పంట కలిగిన 100 జిల్లాలను ఈ పథకం కింద లబ్ధి చేకూరాలని ఉంది దీని ద్వారా 1.7 కోట్ల మంది రైతులకు మేలు జరుగుతుంది. 8 కోట్ల మంది చిన్నారులు కోటి మంది బాలింతల కోసం అంగన్వాడి 2.0 పేరుతో పౌష్టికాహారం అందించటం శుభపరిణామంశనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025- 26 బడ్జెట్లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగులకు పన్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం మధ్యతరగతి కుటుంబాల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహాలను అందించటం అభినంద ీనీయం 10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మొదటి సంవత్సరం 10 లక్షల కార్డులు జారీ లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఔత్సాహక పారిశ్రామికవేత్తల కింద ఒక్కొక్కరికి 2 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయటం శుభపరిణామం ఇది పూర్తిగా పేద మధ్యతరగతి కుటుంబాలకు మరియు రైతు సోదరులకు, విద్యార్థులకు, బాలింతలకు, లబ్ధి చేకూర్చే బడ్జెట్, ఇంత మంచి బడ్జెట్ను ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కి భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ నుండి ఉదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

## ఖాజా గౌస్ ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం





**ఇల్లందు, ఫిబ్రవరి 1, ప్రజాజ్యోతి:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారం ఢిల్లీ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ముఖ్యమంత్రి షీలా దిక్షిత్ కుమారుడు సందీప్ దిక్షిత్ విజయాన్ని కాంక్షిస్తూ ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎన్నికల కో - అబ్జర్వర్ యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్, ఆప్, బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థులు బరిలో నిలిచారని పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీలో కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ఓటర్లు కాంగ్రెస్ పార్టీని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఢిల్లీ ఓటర్లు ఆప్, బిజెపి పార్టీలను నమ్మే స్థితిలో లేరని, కాంగ్రెస్ ను ఓట్లు వేసి అందరిస్తారన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సైతం ఆయన పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

## జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -XI

### 40 మంది బాలకార్మికులకు విముక్తి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 1 ( ప్రజాజ్యోతి) :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ -XI కార్యక్రమం సత్ఫలితాన్ని ఇస్తుంది. ఈ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ -XI కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించామని తెలిపారు. ఇందులో 33 మంది మగ పిల్లలు, ఏడుగురు బాలికలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 27 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నందున, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని, ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. ఆపరేషన్ స్మైల్ -%శ×% లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## ట్రైకర్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలి



**పాల్వంచ, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాండురంగాపురం లో సమావేశం నిర్వహించడం జరిగింది, సేవ లాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భద్రు నెయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజయంతి ఫిబ్రవరి 15 నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి, గోర్ బోలి భాషను అసెంబ్లీలో తీర్మానించాలి, ఎస్టీ కార్పొరేషన్ నిధులు 2020-21, 2021-22 సంవత్సర ట్రైకర్ బడ్జెట్ నిధులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ లబ్ధిదారులకు సబ్సిడీ రాలేదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలి, ఫిబ్రవరి 7 అసెంబ్లీ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవిని లంబాడి సామాజిక వర్గానికి కేటాయించాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులకు ప్రత్యేక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చెయ్యాలి

## పి. ఎస్.డబ్ల్యూ.యు కొత్తగూడెం రీజియన్ కమిటీ అధ్యక్షుడిగా అమర్లపూడి శరత్.




**సత్తుపల్లి ఫిబ్రవరి1 ప్రజా జ్యోతి.:** ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టి.యు.సి.ఐ అనుబంధ రాష్ట్ర రెండవ మహాసభ ఇల్లందు పట్టణంలోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించడం జరిగిందని, రాష్ట్ర కమిటీ లో సత్తుపల్లి నుంచి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షుడిగా అమర్లపూడి శరత్, రీజీయన్ కమిటీ సభ్యులుగా రమేష్, రవి, ప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగిందని ప్రగశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సి వై పుల్లయ్య తెలిపారు. సింగరేణి ప్రస్తారంగా పరిశ్రమంలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు 56 డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన శ్రమకు తగిన వేతనం ఇవ్వటం లేదని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. మహాసభలో కొన్ని తీర్మానాలు కూడా చేయడం జరిగింది, వేతనాల పెంపుదలకై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. సింగరేణిలో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. గైర్హాజరు పేరుతో విధిస్తున్న పెనాల్టీలను వెంటనే రద్దు చేయాలని, ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, నర్సరీ, సులభ్, కోల్డ్ ట్రాన్స్పోర్ట్ లాంటి తదితర సెక్షన్లకు సీఎంపిఎఫ్ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేతనాల పెంపదలకై తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగిందనీ వారు తెలిపారు.

## ఎమ్మెల్యే ఇంట అరుదైన ఆపిల్ పంట.

### ఖాళీ సమయాలలో మొక్కలపై దృష్టి పెడతాను ఎంఎల్ఏ మట్టా.



**సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి. :** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అరుదైన ఆపిల్ పంటను పండించినట్లు శనివారం ఆమె తెలిపారు. ఆమె ఇంట రోజ్ ఆపిల్, వాటర్ ఆపిల్, కమ్మరి కాయలు అని పిలిచే వాటర్ ఆపిల్ చెట్లను పెంచి కాయలు పండించారు. ఈరోజు ఆమె కాయలను చూపిస్తూ, ఈ ఆపిల్ మానవ జాతికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా గుండె జబ్బులకు, కొలెస్ట్రాల్, మలబద్ధకానికి ,షుగర్, బిపి ఫిట్స్, కిడ్నీలో రాళ్ళు, కరగటానికి ఈ కాయలు, ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయని, శరీరంపై నల్లటి మచ్చలు పోవడానికి ,కాలేయ వ్యాధులకు, రొమ్ము క్యాన్సర్, రెక్టింగ్ క్యాన్సర్, చర్మకాంతికి ఉపయోగపడుతుందని ఆమె తెలియజేశారు. ప్రకృతిని ప్రేమించి రాబోయే తరాలకు ఔషధ మొక్కలుగా వాడే ఈ మొక్కను కానుకగా ఇచ్చి వీటిని అభివృద్ధి చేయాలని కోరారు.



# అభివృద్ధిపైనే దృష్టి

**న్యూఢిల్లీ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ. 34,20,409 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లలో రూ. 16,44,936 కోట్లుగా ఉండబోతున్నట్లు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి నిధులు కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించారు. శాస్త్ర, సాంకేతిక రంగానికి రూ. 55 వేల కోట్లు కేటాయించినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఇది 8వ సారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. 'ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి చర్యలు పది విస్తృత రంగాల్లో ఉన్నాయి. పేదలు, యువత, అన్నదాత, మహిళలపై దృష్టిపెట్టినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. 'వ్యవసాయ అభివృద్ధి, దిగుబడి పెంపు, గ్రామాల్లో నిర్మాణాత్మక అభివృద్ధి, సమగ్రాభివృద్ధి పథంలోకి అందరినీ కలుపుకుని వెళ్లడం, మేకిన్ ఇండియాలో భాగంగా ఉత్పత్తి పెంపు, ఎమ్ఎస్ఎమ్ఇలకు మద్దతు, ఉద్యోగాలు కల్పించే అభివృద్ధి, ప్రజా ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణల రంగంలో పెట్టుబడులు, ఇంధన సరఫరా పరిరక్షణ, ఎగుమతులకు ప్రోత్సాహం, ఆవిష్కరణలు పెంచి పోషించడం ఇందులో భాగం. ఈ అభివృద్ధి యాత్రలో వ్యవసాయం, ఎమ్ఎస్ఎమ్ఈ, పెట్టుబడులు, ఎగుమతులు మన శక్తివంతమైన ఇంజన్లు' అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

**బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం**

రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు
పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు
పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు
మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు
రుణాల రికవరీ రూ. 29 వేల కోట్లు
ఇతర వసూళ్లు రూ. 47 వేల కోట్లు
అప్పులు, ఇతర వసూళ్లు రూ. 15,68,936 కోట్లు
మొత్తం ఆదాయం రూ. 50,65,345 కోట్లు
మొత్తం వ్యయం రూ. 50,65,345 కోట్లు
రెవెన్యూ ఖాతా రూ. 39,44,255 కోట్లు
వడ్డీ చెల్లింపులు రూ. 12,76,338 కోట్లు
మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు రూ. 4,27,192 కోట్లు
మూలధన ఖాతా రూ. 11,21,090 కోట్లు
వాస్తవ మూలధన వ్యయం రూ. 15,48,282 కోట్లు
రెవెన్యూ లోటు రూ. 5,23,846 కోట్లు
నికర రెవెన్యూ లోటు రూ. 96,654 కోట్లు
ద్రవ్య లోటు రూ. 15,68,936 కోట్లు
ప్రాథమిక లోటు రూ. 2,92,598 కోట్లు

**బడ్జెట్ కేటాయింపులు ఇలా..**

రక్షణ రంగం %-% రూ. 4,91,732 కోట్లు
గ్రామీణాభివృద్ధి %-% రూ. 2,66,817 కోట్లు
హెూం శాఖ %-% రూ. 2,33,211 కోట్లు
వ్యవసాయ, అనుబంధ రంగాలు %-% రూ. 1,71,437 కోట్లు
విద్యారంగం %-% రూ. 1,28,650 కోట్లు
ఆరోగ్య రంగం %-% రూ. 98,311 కోట్లు
పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు
ఐటీ, టెలికాం %-% రూ. 95,298 కోట్లు
ఇంధన రంగం %-% రూ. 81,174 కోట్లు
వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు %-% రూ. 65,553 కోట్లు
సామాజిక, సంక్షేమ రంగం %-% రూ. 60,052 కోట్లు
శాస్త్ర, సాంకేతిక రంగం %-% రూ. 55,679 కోట్లు

# అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్

**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2025పై పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రశంసలు కురిపించారు. ఇది విజనరీ బడ్జెట్ అని, అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్ అని అభివర్ణించారు. వరుసగా ఎనిమిదో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హైవేస్ మంత్రి నితిన్ గడ్కరి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు అభినందనలు తెలిపారు.

**మోదీ ప్రభుత్వ విజన్‌కు బ్లూప్రింట్: అమిత్‌షా**

కేంద్ర బడ్జెట్‌పై అమిత్‌షా సోషల్ మీడియాలో ప్రధానమంత్రి మోదీ, ఆర్థిక మంత్రిని అభినందించారు. "ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందుతున్న, బెస్ట్ ఇండియా నిర్మాణం దిశగా మోదీ ప్రభుత్వ విజన్‌కు బడ్జెట్ 2025 ఒక బ్లూప్రింట్. రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, బాలల విద్య, న్యూట్రీషియన్ అండ్ హెల్త్ నుంచి స్టార్టప్, ఇన్నొవేషన్ వరకూ ప్రతి రంగంపైన బడ్జెట్‌లో దృష్టి సారించారు" అని అమిత్‌షా అన్నారు. మధ్యతరగతి వర్గం ఎప్పుడూ మోదీ హృదయంలో ఉంటారని, 12 లక్షల ఆదాయం వరకూ జీరో టాక్స్ వల్ల మధ్యతరగతి వర్గానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, లబ్దిదారులందరికీ ఈ సందర్భంగా అభినందలు తెలుపుతున్నానని అన్నారు.

**స్వయంసమృద్ధి భారత్‌కు చేయూత: శివరాజ్**

బీజేపీ 3.0 బడ్జెట్‌పై శివరాజ్ సింగ్ చౌహాన్ సంతోషం వ్యక్తం చేశారు. "స్వయం సమృద్ధి భారత్ నిర్మాణానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది. అభివృద్ధి భారత్ నిర్మాణాన్ని సాధించడానికి అవసరమైన పట్టుదల, గట్టి నమ్మకం బడ్జెట్‌లో కనిపించింది. బడ్జెట్‌లో వ్యవసాయం, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. మధ్యతరగతి వర్గానికి భారీ గిఫ్ట్ ఇచ్చారు. ఆదాయం పన్ను పరిమితి రూ.12 లక్షలకు పెంచుతారని ఏ ఒక్కరూ ఊహించలేదు" అని అన్నారు. అన్నిరంగాల అభివృద్ధిపై బడ్జెట్ దృష్టి సారించిందన్నారు. ప్రజాసంక్షేమం, మానవతా దృక్పథంతో బడ్జెట్ రూపొందించినందుకు ప్రధాన మంత్రి మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.



ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్: గడ్కరి

ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ సహా సంస్కరణలు, యువనాయకత్వం, కమ్యూనిటీ పార్టిసిపేషన్, మహిళా సాధికారత, కేంద్ర రాష్ట్ర సమన్వయంతో అభివృద్ధికి బడ్జెట్ పట్టం కట్టిందని నితిన్ గడ్కరి అభినందించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, డిజిటల్ విస్తరమ, మౌలిక సదుపాయలతో సంపద వృద్ధి పెరుగుతుందన్నారు.

**అభివృద్ధి భారత్ దిశగా: రాజ్‌నాథ్ సింగ్**

అభివృద్ధి భారత్ దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలల సాకరం దిశగా రూపొందించిన అద్భుతమైన బడ్జెట్ ఇదని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. యువత, పేదలు, రైతులు, మహిళలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి బడ్జెట్ దోహదపడుతుందన్నారు. కాగా, బీజేపీ కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని పేదలు, యువకులు, రైతులకు లబ్ధి చేకూర్చడమే కాకుండా, మహిళా సాధికారణ, యువతకు ఉద్యోగావకాశాలు కల్పనకు దోపదపడుతుందని హర్యానా సీఎం నయబ్ సింగ్ సైనీ అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి రూ.5 లక్షలకు పెంచడం వల్ల తమ (హర్యానా) రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

కాగా, ఇది గొప్ప బడ్జెట్ అని, ముఖ్యంగా మధ్యతరగతి వారికి ఎంతో ప్రయోజనం చేకూరే బడ్జెట్‌అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రశంసించారు. రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మైలురాయని అన్నారు. వ్యవసహాయం రంగంలోనూ పలు స్కీమ్‌లు ప్రవేశపెట్టారని, ఇది పాథ్‌బ్రేకింగ్ బడ్జెట్ అని కొనియాడారు.

# తాజా బడ్జెట్‌లో మాల్దీవులకు పెరిగిన కేటాయింపులు

ఈసారి కేంద్ర బడ్జెట్‌లో భారత్ మాల్దీవులకు అందించే ఆర్థిక సాయాన్ని భారీగా పెంచింది. గతంలో పోలిస్తే ఈసారి మాల్దీవులకు అభివృద్ధి కోసం అందించే ఆర్థిక సాయాన్ని మోదీ ప్రభుత్వం ఏకంగా 28 శాతం మేర పెంచింది. గతేడాది ఇరు దేశాల మధ్య తీవ్ర దౌత్య ఉద్రిక్తతలు పొడచూపిన నేపథ్యంలో తాజా కేటాయింపులు ఆసక్తికరంగా మారాయి. ఉద్రికత్తల నడమ భారత్ అప్పట్లో మాల్దీవులకు అందించే నిధుల్లో కోత విధించింది. తదనంతరం, పరిస్థితులు సర్దుమణిగాయనేందుకు సూచనగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మోదీ ప్రమాణస్వీకారానికి కూడా హాజరయ్యారు. దీనికి బలం చేకూర్చేలా భారత్ మార్లదీవులకు ఇచ్చే ఆర్థికసాయాన్ని మునుపెన్నడూ చూడని స్థాయిలో పెంచింది

బడ్జెట్ వివరాల ప్రకారం, ఈమారు మాల్దీవుల అభివృద్ధి కోసం ప్రభుత్వం 600 కోట్లు కేటాయించింది. ఇక గతేడాది మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వం కేవలం 470 కోట్లే కేటాయించింది. ఇక ఎన్నికల నాటి మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.600 కోట్లు కేటాయించడం గమనార్హం.




ప్రధాని మోదీ లక్షద్వీప సందర్శన తరువాత మాల్దీవులు అవాకులు చవాకులు పేలిన విషయం తెలిసిందే. తమ పర్యాటకులను భారత్ తన వైపు ఆకర్షించే క్రమంలో తీసుకున్న చర్య మోదీ పర్యటన అని భావించిన మాల్దీవుల నాయకులు అనవసర వ్యాఖ్యలు చేసి దౌత్య వివాదాన్ని రేకెత్తించారు. ఆ తరువాత ఇండియా వ్యతిరేక ప్రచారంతో గద్దెనెక్కిన ముయిజ్జు క్రమంగా భారత్‌తో సఖ్యత పెంచుకున్నారు.

ఇక పొరుగు దేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన మోదీ ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో భూటాన్‌కు అత్యధికంగా రూ.2150 కోట్ల నిధులను కేటాయించింది. నేపాల్‌కు రూ.700 కోట్లు కేటాయించింది. ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్న మాల్దీవులకు రూ.600 కోట్లు, మారిషస్‌కు రూ.500 కోట్లు ప్రకటించారు.

## ఈ బడ్జెట్‌లో ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యం : మాయావతి

ఇవాళ పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారా మన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఎస్పీ అధ్యక్షురాలు మాయవతి విమర్శలు గుప్పించారు. ఈ బడ్జెట్‌లో ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. ఈ మేరకు మాయవతి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. దేశం అధిక జనాభా, ద్రవ్యోల్బణం, పేదరికం, నిరుద్యోగం రోడ్లు, తాగునీరు , విద్య , వైద్యం లాంటి కనీస సదుపాయాల కొరత తదితర సమస్యలను ఎదుర్కొంటున్నదని, కేంద్ర బడ్జెట్‌లో ఇవేవీ ప్రస్తావనకు రాకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఏండ్ల కొద్ది కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించిన విధానాన్నే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తూ వస్తున్నాయని మాయావతి మండిపడ్డారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తే సామాన్య ప్రజలకు మేలు జరగదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాలు చూసుకుంటే ప్రజా సమస్యలకు పరిష్కారం లభించదని వ్యాఖ్యానించారు. బీజేపీ 'డెవలప్డ్ ఇండియా' విజన్‌లో బహుజనులను కూడా కలుపుకుపోవాలని ఆమె చురకవేశారు.

## మళ్లీ భారీగా ఎన్‌కౌంటర్



**రాయ్‌పూర్, ఫిబ్రవరి 01:** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకొంది. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు హతమయ్యారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భద్రతా దళాలు వెల్లడించాయి. మరోవైపు మావోయిస్టుల కోసం భద్రతా దళాలు చేపట్టిన కూబింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. గంగలూరు పోలీస్ స్టేషన్ పరధిలో మావోయిస్టులు సమావేశమయ్యా రంటూ భద్రతా దళాలకు శనివారం ఉదయం సమాచారం అందింది. దీంతో ఆ ప్రాంతానికి చేరుకొన్న భద్రత దళాలు కూంబింగ్ చేపట్టాయి. ఆ క్రమంలో వారికి మావోయిస్టులు ఎదురు పడ్డారు. దీంతో వారు.. భద్రతా దళాలపై కాల్పులకు తెగబడ్డారు. ఆ వెంటనే భద్రతా దళాలు స్పందించి.. ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో ఇరువైపులా హెూరా హెూరీ కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరిగవచ్చని భద్రతా దళాలు స్పష్టం చేస్తున్నాయి.

ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటికే పలు ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. ఆ యా ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులు మరణించిన విషయం విధితమే. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామంటూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే స్పష్టమైన ప్రకటన చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే దాదాపుగా మావోయిస్టులు తుడుచు పెట్టుకు పోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మాత్రం వారి జాడ ఇంకా ఉంది. దీంతో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు కేంద్రం వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది. అందులోభాగంగా మావోయిస్టులు లొంగి పోయి జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే.

ఇక కేంద్రం హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో రెండు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా మావోయిస్టుల బాధిత కుటుంబాలతో సమావేశమయ్యారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీస్ స్టేషన్‌లో సీఎం దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సీనియర్ మావోయిస్టు చలపతి మరణించారు. ఆయనపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తున్నాయి. అందులోభాగంగా తరచూ ఎన్‌కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి.

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది

పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పందించారు. ఈ బడ్జెట్ 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా రాహుల్‌గాంధీ నేరుగా 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది' అని వ్యాఖ్యానించారు. అయితే మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ మాత్రం బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ బడ్జెట్‌ను దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఒక వీడియో ప్రసంగాన్ని విడుదల చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967